


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 22-08-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 322 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### గ్రామదర్శినిలో భాగంగా జిల్లా అధికారులు

# పర్యటించాలి

- సమస్యలు తెలుసుకుని పరిష్కరించండి
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ముందంజలో ఉన్నాం
- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్





విశాఖపట్నం: గ్రామ దర్శినిలో భాగంగా జిల్లా అధికారులు తప్పనిసరిగా గురు, శుక్రవారాలలో ఆయా గ్రామాలలో పర్యటించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, రాష్ట్ర కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులతో గ్రామదర్శిని, ప్రభుత్వ శాఖల పురోగతి, కేంద్ర ప్రభుత్వ సహాయ నిధులు, ఉపాధి హామీ, తాగునీరు, ఒడిఎఫ్ ప్లస్, ఈ ప్రగతి తదితరాల అంశాలపై మాట్లాడారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ముందంజలో ఉన్నామన్నారు. సగటు . వృద్ధి రేటు సాధించామన్నారు. జిల్లా వారీగా విజన్ డాక్యుమెంట్‌లను రూపొందించి సంక్షేమ పథకాలను ప్రజలలోకి విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామదర్శిని కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును పరిశీలించాలన్నారు. అర్హులకు ప్రతి పథకం చేరే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతీ ఒక్క గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్నారు.గత నాలుగు సంవత్సరాలలో చేపట్టిన పనుల వలన ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఫారం ఫాండ్స్ తవ్వకం మరియు వర్షం నీటి ద్వారా భూగర్భ జలాలు వృద్ధి చెందాయన్నారు. ప్రతీ నెలా 4వ శనివారం తప్పనిసరిగా ఆరోగ్య పరిరక్షణపై అవగాహన

తరువాయి 2లో..

## ప్రజా సమస్యలు తెలుసుకుని సమస్య పరిష్కారానికే పాదయాత్ర

### వైకాపాలో పలువురి చేరిక



పాయకరావుపేట : ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని.. భరోసా నింపేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర విశాఖపట్నంలో దిగ్విజయంగా కొనసాగుతోంది. జననేత చేపట్టిన పాదయాత్ర 242వ రోజు మంగళవారం ఉదయం.. విశాఖపట్నం జిల్లా పాయకరావు పేట నియోజకవర్గ కైలాసపట్నం శివారు నుంచి ప్రారంభమైంది. కైలాసపట్నం దగ్గర మహిళలు బారులు తీరి... వైఎస్ జగన్‌కు స్వాగతం పలికారు.

అక్కడ నుంచి చౌడువాడ క్రాస్, గొట్టివాడ, పండూరు క్రాస్ మీదుగా రామచంద్రపురం క్రాస్ వరకు పాదయాత్ర కొనసాగనుంది. లంచ్ విరామం అనంతరం తిరిగి పాదయాత్ర ప్రారంభమవుతుంది. దార్లపూడి జంక్షన్ మీదుగా దార్లపూడి వరకు వైఎస్ జగన్ పాదయాత్ర కొనసాగిస్తారు. రాత్రికి జననేత అక్కడే బస చేస్తారు. కాగా, వైఎస్ జగన్ పాదయాత్ర సాగుతున్న మార్గంలో పండుగ వాతావరణం నెలకొంది. దారిపొడవునా ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వైఎస్ జగన్ పాదయాత్ర సాగిస్తున్నారు.

తరువాయి 2లో..

## తిరుమలలో పవిత్రోత్సవాలు ప్రారంభం



తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు మంగళ వారం వైభవంగా ప్రారంభమయ్యాయి. పవిత్రోత్సవాల్లో భాగంగా మొదటి రోజు పవిత్ర ప్రతిష్ట కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారిని పవిత్ర మండపంలోని యాగశాలకు తీసుకొచ్చారు. అక్కడ హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. సంపంగి ప్రాకారంలోని కల్యాణ మండపంలో ఉత్సవర్లకు స్నపన తిరుమంజనంతో పాటు పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుంగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం నిర్వహించారు. శ్రీవారి ఆలయంలో నిర్వహించే కైంకర్యాల్లో తెలిసీ తెలియక చోటుచేసుకునే దోషాల నివారణకు ఏటా మూడు రోజుల పాటు ఈ పవిత్రోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

### పోలవరం పూర్తయితే

## జగన్ ఎడ్రస్ గల్లంతే

- జగన్‌పై మండిపడిన దేవినేని ఉమా
- సంక్రాంతికి వెలిగొండ నుంచే నీరిస్తాం



అమరావతి: రాష్ట్ర రాజధాని అమరావతి, పోలవరం పూర్తయితే జగన్ అడ్రస్ గల్లంతవుతుందని మంత్రి దేవినేని ఎద్దేవా చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా రాదని ఉమా జోస్యం చెప్పారు. ఏపీలోని ప్రాజెక్టులు, డ్యామ్‌లలో జలకళ కన్పిస్తోందని, ఇప్పటివరకు గోదావరి నుంచి 1340 టీఎంసీల నీళ్లు సముద్రంలో కలిశాయని తెలిపారు. రాయలసీమలో తీవ్ర వర్షాభావ పరిస్థితి ఉందని, రాష్ట్రవ్యాప్తంగా 24 లక్షల హెక్టార్లలో పంటలు వేశారని చెప్పారు. 2019 సంక్రాంతికి వెలిగొండ ప్రాజెక్టు నుంచి నీరిస్తామని దేవినేని

తరువాయి 2లో..

## మైనర్ బాలికపై ప్రిన్స్‌పాల్ అత్యాచార యత్నం

### స్టేషన్ ముందు బైఠాయించిన సహచర విద్యార్థులు





విశాఖ క్రైం : ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఓ మైనర్ బాలికపై ఓ కళాశాల ప్రిన్సిపల్ అఘాయిత్యానికి యత్నించాడు. ఈమేరకు బాధితురాలు ఫిర్యాదు మేరకు తెలిసిన వివరాలు ప్రకారం డాబాగార్డెన్స్ ప్రేమసమాజం వద్ద నున్న ఓ కలశాలలో ఇంటర్ మీడియట్ మొదటి ఏడాది చదువుచున్న ఓ మైనర్ బాలికపై కళాశాల ప్రిన్స్ పాల్ జీవీఎస్ ఎన్ కుమార్ మురళీనగర్ లో ఉన్న తన ఇంటికి ప్రిన్సిపాల్ నాన్నగారికి ఆరోగ్యం బాగో లేదు అని నమ్మ పలికి రమ్మని గత శుక్రవారం సహాయం నిమిత్తం రమ్మని నమ్మ పలికి ఫోన్ చేసాడు. కళాశాల ప్రధాన ఉపాధ్యాయుడు అన్న గౌరవంతో ఇంటికి వెళ్ళాను ఈ మేరకు ఇంటికి వెళ్లగా ఇంటికి తలుపులు గడియలు పెట్టి నాపై అత్యాచారానికి ప్రయత్నించాడు. ఈ మేరకు ఆ ప్రదేశం నుండి తప్పించుకుని నా తోటి విద్యార్థిని విద్యార్థులకు జరిగిన సంఘటన వివరించాను. అయితే ఇదిలా ఉండగా మరుసటి రోజు మరలా తనకు ఫోన్ చేసి మరల తనింటికి రమ్మని ఫోన్ చేశాడని నాకు తలనొప్పిగా ఉందని ఆరోగ్యం బాగోలేదని నేను రానని చెప్పి అక్కడకు వెళ్లడం విరమించుకున్నారు. జరిగిన

తరువాయి 2లో..




## జర్నలిస్టులకు ప్రభుత్వం శుభవార్త



అమరావతి: జర్నలిస్టులకు పక్కా ఇళ్ల కోసం పేర్ల నమోదు కార్యక్రమాన్ని మంత్రి కాల్వ శ్రీనివాసులు ప్రారంభించారు. పేర్ల నమోదు కోసం ప్రత్యేకంగా వెబ్‌సైట్ రూపొందించిన ప్రభుత్వం. ఆన్‌లైన్‌లోనే పేర్ల నమోదుకు అవకాశం కల్పించారు. జర్నలిస్టులకు సొంతిల్లు ఉండాలనే సదుద్దేశంతోనే సీఎం చంద్రబాబు ఈ స్కీమ్ రూపొందించారని మంత్రి తెలిపారు. సొంతిల్లు ఉండాలనే కలను సాకారం చేసే ప్రక్రియలో భాగంగానే ఈ స్కీమ్ రూపకల్పన చేశామని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పక్కా ఇళ్ల పథకంలో జర్నలిస్టులను లబ్దిదా రులను చేస్తున్నామన్నారు. అందుకోసమే ఇళ్ల కేటాయింపునకు జర్నలిస్టుల వివరాలు సేకరణ.. పేర్లు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించామని వెల్లడించారు. ఒకవేళ జర్నలిస్టుల కుటుంబ సభ్యుల పేర్లతో స్థలం ఉన్నా.. రాయితీ వర్తిస్తుందని మంత్రి స్పష్టం చేశారు.


సత్యపాల్ మాలిక్

## ఏడు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు

న్యూఢిల్లీ : ఏడు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం బిహార్ గవర్నర్‌గా ఉన్న సత్యపాల్ మాలిక్‌ను జమ్మూ కశ్మీర్ గవర్నర్‌గా నియమించారు. బిహార్ కొత్త గవర్నర్‌గా లాల్జీ టాండన్ నియమితులయ్యారు. మేఘాలయ గవర్నర్‌గా తథాగత రాయ్, త్రిపుర గవర్నర్‌గా కప్తాన్ సింగ్ సోలంకి, సిక్కిం గవర్నర్‌గా గంగా ప్రసాద్, ఉత్తరాఖండ్ గవర్నర్‌గా బేబీ రాణి మౌర్య, హరియాణ గవర్నర్‌గా సత్యదేవ్ నారాయణ్ ఆర్యహాస్‌లను నియమిస్తూ ఉత్తర్వులు వెలువరించింది.



# గీతం ఎన్ఎస్ఎస్ వలంటీర్ల రక్తదానం



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇసిఇ విభాగం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వలంటీర్ల ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) బ్లడ్ బ్యాంకు ఆవరణలో జరిగిన ఈ శిబిరాన్ని ఇసిఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ పి.వి.వై జయశ్రీ ముఖ్యఅతిథిగా హాజరయి ప్రారంభించారు. జిమ్‌సర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.శ్యామప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ 18నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు రక్తదానం చేయడం ఆరోగ్యకరమన్నారు. జిమ్‌సర్ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.పి.రావు మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం ద్వారా గుండె జబ్బుల బారిన పడకుండా ఉండవచ్చునన్నారు. జిమ్‌సర్ బ్లడ్ బ్యాంక అధికారి డాక్టర్ ఆర్. సుధాకర్ మాట్లాడుతూ రక్తదానం ద్వారా ప్రాణదాతలుగా నిలవ వచ్చునన్నారు. కార్యక్రమంలో భాగంగా 75 మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు రక్తదానం చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు మహ్మద్ కె.ఎమ్.చిస్టి, డాక్టర్ బి. సూరిబాబు నాయక్, డి.సందీప్ వర శంకర్, విద్యార్ధి ప్రతినిధులు కె.సాయిరామ్, ఎమ్.కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఒకేషనల్ కాలేజీ విద్యార్థులకి అండగా నిల్చున్న

## వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్



విశాఖపట్నం : విశాఖ దక్షిణిగా నియోజకవర్గం లోని డాబాగార్డెన్స్ వద్ద గల విశాఖ ఒకేషనల్ కాలేజీ విద్యార్థులకి విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ అండగా నిలబడ్డారు. విశాఖ ఒకేషనల్ కాలేజీ విద్యార్థినిలుపై సదరు కాలేజీ ప్రిన్సిపాల్ కుమార్ లైంగిక వేధింపులకు గత కొంత కాలంగా పాల్పడుతున్నాడు అందులో భాగంగా రెండు రోజుల క్రితం ఒక విద్యార్థిని తన ఇంటికి పిలి పించి బలవంతం చేయబోవటంతో ఆ విద్యార్థిని అక్కడ నుండి తప్పించుకుని వచ్చేసింది ఆ విష్యం వెలుగులోకొచ్చిన్న వేళ, ఆ కాలేజీకి కనీసం గుర్తింపు కూడా లేదని తెలుసుకున్న విద్యార్థులు ఆందోళన చెందారు. ఈ సమయంలో అక్కడికి చేరుకున్న కొండా రాజీవ్ గాంధీ మరి కొంతమంది ఇతర ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు అయన ఐద్వా, ఎస్.ఎఫ్.ఐ కలిసి కంచరపాలెం పోలీస్ స్టేషన్ ఎదుట మెరుపు ధర్నాకి దిగారు. వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ, ఐద్వా నాయకురాలు ప్రియాంక ఇద్దరు పోలీసులను గట్టిగ నిలదీశారు దీనితో కంచరపాలెం ఎస్సై మాట్లాడుతూ నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని కఠినమైన సెక్షన్లు కింద కేసు నమోదు చేశామని నిందితులని శిక్షించి తీరుతామని సర్ది చెప్పే ప్రయత్నం చేసారు. విద్యార్థులు తమ తక్షణ కర్తవ్యం కింద జిల్లా జాయింట్ కలెక్టర్ ని కలిసి తమని చట్ట ప్రకారం వేరే ఒక గుర్తింపు ఉన్న కాలేజ్ ద్వారా పరిక్షలు అనుమంతించాల్సిందిగా కోరనున్నారు. అవ సరమైతే అన్ని కళాశాలలను కలుపుకుంటూ భారీ ధర్నాకి దిగుతామని విద్యార్థులు, వైసీపీ యువజన విభాగం, ప్రజా సంఘాలు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర కార్య దర్శి ప్రియాంక, ఈశ్వరమ్మ, ఎస్.ఎఫ్.ఐ విద్యార్థి సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

# చెత్త బుట్టలు పంపిణీ

పరవాడ: పరవాడమండలము ఇ.బోనంగి పంచాయితీ పరిదిబొద్దపువానిపాలెం గ్రామంలో చెత్తబుట్టలునుపంపిణీచేసారు. ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిలుగా ఎంపిటిసి సభ్యులు డాక్టర్ గొర్లి శ్రీనువాసురావు మరియు తాజామాజీసర్పంచ్ బొద్దపునూకరత్నం చేతులు మీదగామూడువందలయాభై కుటుంబాలుకు పంపిణీ చేసారు. అనంతరము అతిథిలుమాట్లడుతూ కేంద్రరాష్ట్రపభుత్వాలు గ్రామాలునుపరిశుభ్రంగాఉంచేందుకుగానూ ఈతడిచెత్త-పొడిచెత్త సేకరించేందుకు ఈచెత్తబుట్టలనుపంపిణీచేసామనిఅన్నారు. చెత్తనుఎక్కడపడితేఅక్కడవేయకుండా ఈచెత్తబుట్టలోవేసి ఘన వ్యర్ధనివారణ కేంద్రాలుకుతరిలించాలని కోరారు. ఈ కార్య క్రమంలో సెక్రెటరీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కేరళ రాష్ట్ర ప్రజలకు
## విద్యామార్గ్, కేథరిన్ విద్యాసంస్థల ఆర్థిక సహాయం



భీమునిపట్నం : వరదల కారణంగా అతలాకుతలం మయిన కేరళ రాష్ట్ర ప్రజలకు విద్యామార్గ్,కేథరిన్ విద్యాసంస్థలు అండగా నిలబడి సహాయం అందించడానికి ముందుకు వచ్చాయి. ఈ సందర్భంగా కేథరిన్ విద్యా సంస్థల డైరెక్టర్ సుష్మా ఇవాంజలీన్ రాయ్ మాట్లాడుతూ తోటి మానవులు కష్టాల్లో ఉన్నపుడు మేము వు న్నాం అనేమాట ఎంతో ధైర్యాన్ని ఇస్తుందని ఆమె అన్నారు. అలాంటి ధైర్యం కేరళ రాష్ట్ర ప్రజలలో రావాలనే ఉద్దేశ్యంతో మన వంతు కృషి చేస్తున్నామని , గతంలో మనరాష్ట్రం లో పైలిన్, నీలం, హుద్ హుద్ తుఫాన్ వచ్చినప్పుడు తమతో పాటు తమ విద్యార్థుల తల్లిదండ్రులు సహాయం చేసినట్లు ఇప్పుడు కూడా కేరళ ప్రజలకు సహాయం చేయడానికి ముందుకు వచ్చినందుకు చాలా గర్వంగా ఉందని ఆమె తెలిపారు. అలాగే కేరళ రాష్ట్ర వరద బాధితులకు కేథరిన్ విద్యా సంస్థలలో 5వతరగతి చదువు తున్న ఎం. జెస్సీ క్రిసోలైట్ తన కిడ్డీ బ్యాంక్ లో దాచుకున్న రూ.825 ను కేథరిన్ డైరెక్టర్ సుష్మా ఇవాంజలీన్ రాయ్ కు అందించి తన మానవత చాటుకుంది.

## ఆర్టీసీ బస్సు ఢీ కొని
# యువకుడు దుర్మణం



గాజువాక: మల్కాపురం పోలీస్‌స్టేషన్ పరిది కోరమండల్ సంస్థ సమీపం ప్రధాన రహదారిలో ఆర్‌టిసి బస్ ఢీ కొన్న సంఘటనలో యువకుడు దుర్మరణం చెందాడు. మంగళవారం జరిగిన ఈ రోడ్డు ప్రమాదంతో స్థానికులు భయాందోళనకు గురైయ్యారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. నగరంనుంచి గాజువాక ప్రాంతానికి గాజువాక డిపోకి చెందిన 99సర్వీస్, ఎపి 11జెడ్ 3836 నెం.గల ఆర్‌టిసి బస్ వస్తుందని కోరమండల్ స్మశానవాటిక సమీపంనకు వచ్చేసరికి యువకుడిని ఆర్‌టిసి బస్ ఢీకొనడంతో ఈ ప్రమాదం సంబవించింది. విషయం తెలుసుకున్న మల్కాపురం స్టేషన్ సి.ఐ కేశవరావు, ట్రాఫిక్ సి.ఐ బాస్కరరావు పోలీసు సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతుడిని కెజిహెచ్‌కు పోస్టు మార్టం నిమిత్తం తరలించామని,యువకుడి పూర్తి వివరాలు తెలియ వలసి వుందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు మాల్కాపురం ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

## మొదటి పేజీ తరువాయి

## గ్రామదర్శినిలో భాగంగా జిల్లా అధికారులు పర్యటించాలి

మరియు విరివిగా మొక్కలు నాటే కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించాలన్నారు. ఓడిఎఫ్ ప్లస్ అన్ని జిల్లాలలోను తప్పనిసరిగా చేయాలని, చిన్నారులు, గర్భిణీలకు, పౌష్టికాహారం లోపం లేకుండా చూడాలన్నారు. నెల రోజుల్లో ఈ పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్చి చేయాలన్నారు. గృహ నిర్మాణాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను 2019 నాటికి పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ కన్వర్జెన్స్‌లో భాగంగా సీసీ రోడ్లు, డ్రైన్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, మరుగుదొడ్లు, నిరంతర నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం తదితరాల పనులన్నింటినీ వేగవంతం చేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు సంబంధించి జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గ్రామ దర్శినికి ప్రత్యేకాధికారులుగా సీనియర్ ఆఫీసర్లను 4 నుండి 5 మండలాధికారుల బృందాలను నియమించడం జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంత మండలాలలో నీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్, మరుగుదొడ్డి నిర్మాణాలకు సంబంధించి కొంత పెండింగ్‌లో ఉందని, నెల రోజుల్లో పూర్తి చేయనున్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి అక్టోబర్ నాటికి పూర్తి చేస్తామన్నారు. ట్రాన్స్‌పోర్ట్ చేయడానికి 20 శాతం అదనంగా నిధులివ్వడం జరిగిందన్నారు. మరుగుదొడ్లకు సంబంధించి కూడా అదనంగా మంజూరయ్యాయన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ జి. సృజన, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై ప్రిన్స్‌పాల్ అత్యాచార యత్నం

సంఘటన సహా ఉపాధ్యాయులకు చెప్పగా వారు సూచనల మేరకు మొదటి రెండవ పట్టణ భద్రతా పోలీస్ స్టేషన్కు వెళ్లగా ఇది మా పరిధి కాదని మీరు కంచరపాలెం పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేసానని పేర్కొన్నది. ఈ మేరకు బాధితురాలు విలేకరులతో మాట్లాడుతూ నాకు జరిగినటువంటి ఈ సంఘటన మరి ఏ ఇతర బాలికలకు జరక్కుండా కఠినముగా శిక్షించాలని కోర్చున్నాని పేర్కొంది.

ఈ కాలేజ్ లో ప్రిన్సిపల్స్ గ్లోరీ, ఏ ఎస్ ఎన్ కుమార్ ఉన్నంతకాలం ఈ కాలేజీలో చదువుకునే పరిస్థితి లేదని విద్యార్థిని విద్యార్థులు పేర్కొన్నారు బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్సై ఉమా మహేశ్వరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పోలవరం పూర్తయితే జగన్ ఎడ్రస్ గల్లంతే

ఉమా స్పష్టం చేశారు. అమరావతి, పోలవరంపై జగన్ నిత్యం అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు

## 200 మంది పార్టీలో చేరిక..

### ప్రజా సమస్యలు తెలుసుకుని సమస్య పరిష్కారానికే పాదయాత్ర

విశాఖ జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో వైఎస్ జగన్ పాదయాత్రలో ఆయనను కలిసేందుకు వేలాది మంది తరలివస్తున్నారు. ప్రజల కోసం వైఎస్ జగన్ పడుతున్న కష్టాలను చూసి పలువురు పార్టీలో చేరడానికి ఆసక్తి చూపుతున్నారు.

ఇవాళ రిటైర్డ్ ఎస్పీ ప్రేమ్‌బాబు, టీడీపీ నాయకులు గెడ్డమూరి రమణ, మునగాడ చిరంజీవితోపాటు 200మంది కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. ప్రజల కోసం కష్టపడుతున్న ఏకైక నాయకుడు వైఎస్ జగన్ మాత్రమేనని వారు అన్నారు. కాగా, పండూరు క్రాస్, రామచంద్రాపురం క్రాస్ మీదుగా పాదయాత్ర సాగుతోంది. దార్లపూడి వరకు పాదయాత్ర కొనసాగనుంది. వైఎస్ జగన్‌పై ఉన్న అభిమానంతో పలువురు ఆయనపై పాటలు రూపొందించి పాడారు. పాటల ద్వారా వైకాపా ప్రత్యేకతలను చాటిచెప్పారు.

## ఇదం జగత్ టీజర్ రిలీజ్ చేసిన వైఎస్ జగన్



సుమంత్ హీరోగా తెరకెక్కిన ఇదం జగత్ మూవీ టీజర్‌ను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మంగళవారం విడుదల చేశారు. పాయకరావుపేట నియోజకవర్గం దార్లపూడి గ్రామంలోని పాదయాత్ర విడిది శిభిరంలో చిత్రయూనిట్ సమక్షంలో ఆయన టీజర్‌ను రిలీజ్ చేశారు. టీజర్‌లో.. ఇక్కడ మనిషి చావు న్యూసే.. మనిషి జ్ఞాపకాలు న్యూసే.. ప్రేమ న్యూసే.. స్నేహం న్యూసే.. చేయాలనుకుంటే ప్రతిదీ న్యూసే అది ఎన్‌క్యాష్ చేసుకోవడం తెలుసుకోండి. అవసరమైతే ఆ న్యూస్ క్రియేట్ చేయడం కూడా తెలిసుండాలి అది నాకు తెలుసు అనే సుమంత్ డైలాగ్స్ ఆకట్టుకున్నాయి. ఈ డైలాగ్స్‌తో సుమంత్ కెమెరామన్ పాత్రల్లో నటించినట్లు తెలుస్తోంది. ఈ చిత్రం ద్వారా అంజు కురియన్ హీరోయిన్‌గా పరిచయమవుతుంది. విరాట్ పిల్మ్స్ అండ్ శ్రీ విఘ్నేష్ కార్తీక్ సినిమాస్ పతాకాలపై అనిల్ శ్రీ కంఠం దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాను జొన్నలగడ్డ పద్మావతి, గంగపట్నం శ్రీధర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శివాజీ రాజా, ఛలో ఫేమ్ సత్య, ప్రియదర్శిని రామ్, ఆదిత్యమీనన్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

# నెలరోజుల్లో గుంతలు లేని రోడ్లుగా విశాఖను తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: రానున్న నెలరోజుల్లో జిల్లాలోని రోడ్లపై ఉన్న గుంతలు అన్ని పూడ్చివేసి గుంతలు లేని రోడ్లుగా విశాఖను తీర్చిదిద్దాలని పంచాయితీరాజ్, ఆర్అండ్‌బి, నేషనల్ హైవే అథారిటీ అధికారులను జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన రహదారి భద్రత కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహ దారులు అన్నింటిని గుంతలు లేని వాటిగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ పనుల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని ముఖ్యమంత్ర సూచించారన్నారు.

అదనపు పోలీస్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ జాతీయ రహదారిలో రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేయాలని, పరవాడ-అచ్యుతాపురం రోడ్డుపై లైటింగ్ ఏర్పాటు చేయాలని, అన్ని జంక్షన్లలో రబ్బరు స్పీడ్‌బ్రేకర్లను ఏర్పాటు చేయాలని కోరారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపవలెను



విశాఖపట్నం: వినాయక నవరాత్రి ఉత్సవంల సందర్భంగా మంగళవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నగర పోలీస్ కమిషనర్ మహేష్‌చంద్ లడ్డా, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జివియంసి కమిషనర్ హరినారాయణన్, డీసీపీలు , ఇతర శాఖల ముఖ్య అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధి కారులు వినాయక నవరాత్రి ఉత్సవాలు సక్రమంగా జరుగుటకు నిర్వాహకులకు సూచనలు చేయుట జరిగినది.

ఉత్సవ కమిటీ వారు వినాయకచవితి నిర్వహించుటకు ముందుగా సంబంధిత ఏరియా అసిస్టెంట్ కమిషనర్ వారి కార్యా లయంలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కంట్రోల్‌రూం నందు ముందస్తు అనుమతి పొందవలెను. ఈ అనుమతులు సెప్టెంబర్ 1వతేదీ నుండి జారీ చేయబడును.

ప్లాస్టర్‌ఆఫ్ పారిస్, కృత్రిమ రంగులు ఉపయోగించిన విగ్రహాలను పర్యావరణ పరిరక్షణ నిమిత్తం ఉపయోగించరాదని, మట్టితో తయారుచేసిన విగ్రహాలను ఉపయోగించవలెనని సూచన చేయడమైనది.

నిమజ్జనం నిర్ధేశించిన సమయంలో ఊరేగింపు ప్రారంభించి, నిర్ణీత సమయంలో నిర్ధేశించిన ప్రాంతంలో మాత్రమే చేయవలెను.

పార్క్ హోటల్ నుండి కోస్టల్ బాటరీ వరకు నిమజ్జనం నిషేధించడమైనది.

ఊరేగింపు సమయంలో అశ్లీల పాటలు, నృత్యములు చేసిన యెడల, మందుగుండు సామానులు వెలిగించిన వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోబడును.

# అతనో సైన్యం...ఒక కావ్యం

మన కష్టంలో తానో ఆసరాయై....మన బాధల్లో తనో....ఊరటై..నిరంతరం మనకోసం తపించే ఆత్మీయుడు ఉన్నా రంటే అతనే మనకు ఈ సమాజం ఇచ్చిన ఆపద్భాందవుడు. అతనే ఒక సైన్యంగా మనం భావిస్తాం....అతని కరుణ రసాత్మకతనే ..అతని ఆలంబననే కావ్యంగా పిలుస్తాం. అలాంటి అరుదైన వ్యక్తి తారసపడితే నిండార ఆశీర్వదిస్తం. అబినందిస్తాం. ఆ అబినందనకు నిర్వచనం ఎం.డి.ఖలీలుల్లా షరీఫ్. నిండా నాలుగుపదులు లేని తాను గత రెండున్నర దశాబ్ధాలుగా లనదైన రీతిలో...సమాజం కోసం తపిస్తూ అందరిలో ఒక్కడిలా...తానే అందరికి ఆప్తుడులా మన భుజం తట్టి కొండంత ధైర్యాన్ని ఉత్సా హాన్ని అందిస్తూ నడిపిస్తాడు. నీలం తుఫాను..హుదూద్ విపత్తు రాగానే రెక్కలుకట్టుకుని కృష్ణాజిల్లా వెళ్ళి నెలరోజులు రాత్రి, పగలు తేడాలేకుండా బాధితులకు అన్నపానీయాలు అందిస్తూ...తనకు చూసి స్పందించిన ప్రజాప్రతినిధులను, అధికారులను కూడా ఆశ్చర్యపరిచారు. తనని చూస్తే...'పరుకోసం పాటుపడని నరుని బతుకు దేనికని' మనల్ని తన జీవితం ప్రశ్నిస్తుంది.కృష్టాజిల్లా చీమలపాడులో జన్మించి...జన్మత: ..కుటుంబ వారసత్వంగా వచ్చిన సేవాదృకృధాన్ని నిలువెల్లా రక్తంలో నింపుకుని...తాను ఏ పరిస్థితుల్లో ఉన్నా కష్టం వచ్చినవారి చెంతకు పరుగుల పెట్టడంవారిని ఓదార్చడం.ఉన్నంత లో సాయం చేయడం ..వారికోసం కష్టాన్ని...నష్టాన్ని కూడా చిరునవ్వుతో స్వీకరించటం అతని వ్యక్తిత్వం. రక్తదాన , వైద్య వైద్యశిబిరాలు నిర్వహించడం... రోగులకు స్వస్థత చేకూరే వరకు వారి చెంతనే ఉంటారు. అనాధలపిల్లల కోసం "అమ్మఒడి..." వృద్ధుల ఆదరణ కోసం వెలుగు ఆశ్రమాలను స్థాపించి పదేళ్ళుగా వారి ఆలనా, పాలనలో జీవితాన్ని గడుపుతున్నారు. గ్రామాల్లోకి పర్యటించి పేదలకు బట్టలు, బడిపిల్లలకు పుస్తకాలు, అంధవిద్యార్థులకు ఆసరాగా వారికోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. విజయనగరం బాబామెట్టలో 14 ఇళ్ళను నిరుపేదలకు నిర్మిస్తున్నారు.

వారి సూర్పిర్తిని చూసి రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి శాఖలో విజలెన్సు అండ్ మోనటరింగ్ సెల్ సభ్యులుగా పదవీ బాధ్యతలను ఇచ్చింది. రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర ఉత్తమ సేవకులుగా గవర్నర్ సంతకంతో ధృవపత్రాన్ని అందించింది. విజయనగరం ప్రెస్‌క్లబ్, మరియు ఏ.పి.యు.డబ్ల్యు.జె సంయుక్తంగా ఉత్తమ సామాజిక సేవా కర్తగా ధృవపత్రాన్ని అందించి ఘనంగా సత్కరించింది. విశాఖలో ఉగాది పురస్కారాన్ని పత్రికల యాజమాన్యం అందించింది. ఇప్పుడు హైదరాబాద్ హెల్త్ కేర్ ఇంటర్ నేషనల్ సంస్థ మధర్‌థెరిస్సా అవార్డును ఈ నెల 26వ తేదీన పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయంలో అందించనుంది.

# కొండవాలు ప్రాంతాల నివాసితులకు న్యాయం చేయాలి

## వైసీపీ నగర అధ్యక్షుడు మళ్ళ విజయ్ ప్రసాద్ డిమాండ్

## సైట్ ఇంజనీర్ హామీ మేరకు దీక్ష విరమణ



విశాఖపట్నం : కొండవాలు ప్రాంతాల్లో నివసిస్తున్న వారిని ఆదుకో వాలని, వారికి తగిన న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ విశాఖ నగర అధ్యక్షుడు మళ్ళ విజయ్ ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొద్ది రోజుగా కురుస్తున్న భారీ వర్షాలకు కొండవాలు ప్రాంతాలు జలమయం అయ్యే సూచనలు ఉన్నందువళ ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ విశాఖ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 49వ వార్డులోని అళూరి సీతారామరాజు విగ్రహం వద్ద మంగళవారం మళ్ళ విజయ్ ప్రసాద్ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఏనాడు కూడా ఇంత భారీ స్థాయిలో ప్రమాదాలు చోటుచేసుకోలేదన్నారు. దీనికి కారణం కనీస జాగ్రత్తలు తీసుకోకుండా, కొండవాలు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారి సూచనలను తీసుకోకుండా అచ్చినాయుడులోవలో గృహ నిర్మాణాలు చేపట్టడమేనన్నారు. దీనివళ క్రింద ఉన్న ఇళ్లలోకి మట్టి, రాయి రావడంతో ఆ ప్రాంత వాసులు గృహాల్లో ఉండలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఎక్కడ తమ గృహాల కు తాకుతోయోనని బెంగతో ఆ ప్రాంత వాసులు భయపడుతున్నారన్నారు. గతంలో తాము ఈ విషయంపై గృహాలు నిర్మిస్తున్న వారికి చెప్పడం జరిగిందన్నారు. అయితే వారు బేఖాతరు చేస్తున్నారన్నారు. గత 30 సంవత్సరాల్లో ఎప్పుడు ఇటువంటి పరిస్థితులు నెలకొలేదని. తూతూమంత్రంగా చర్యలు చేపడితే లాభం లేదని, తక్షణమే వెయ్యి బస్తాల ఇసుక బస్తాలను వేసి రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సాఆర్‌టీయూ నగర అధ్యక్షడు కలిదిండి భద్రీనాథ్, 49వ వార్డు అధ్యక్షుడు పిలకా రామ్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**దీక్ష విరమణ..**

తక్షణమే రిటైనింగ్ వాల్ నిర్మిస్తామని, రక్షణ చర్యలు చేపడతామని టిస్కో సైట్ ఇంజనీర్ ఎన్.ఆర్.కె.రాజు ఇచ్చిన హామీ మేరకు మళ్ళ విజయ్ ప్రసాద్ దీక్ష విరమించారు. కొండవాలు ప్రాంతాల్లో దిగువన నివసిస్తున్న వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్మాణాలు చేపడతామని హామీ ఇచ్చారు. దీంతో మళ్ళ మధ్యాహ్నం 12 గంటలకు దీక్ష విరమించారు.

# దేశీయ విత్తనాలతో రక్షాబంధనాలే ఆనందదాయకం

విశాఖపట్నంః అన్న చెల్లెలికి లేదా తమ్ముడు అక్కకు తమ ప్రేమానురాగాలు, మమతానుబందాలకు చిహ్నంగా మన దేశంలో అనాధిగా ఆచారంగా నిర్వహిస్తున్న రక్షాబంధన దినోత్సవాన్ని (రాఖీ పౌర్ణమి) దేశీయ విత్తనాలతో తయారు చేసిన రక్షాబంధనాలే ఆనందదాయకం, ఆరోగ్యదాయకం అని పర్యావరణ మార్గదర్శి వైశాఖి సంస్థ ప్రెసిడెంట్ డాక్టర్ సూరపనేని విజయకుమార్ అన్నారు. మంగళవారం పౌరగ్రంధాలయంలో నిర్వహించిన ''దేశీయ విత్తన రాఖీల ప్రదర్శన''లో ఆయన మాట్లాడుతూ ఆనందదాయకంగా నిర్వహించే ఈ రక్షాబంధనాన్ని మనం మన దేశీయ విత్తనాలతో తయారు చేద్దాం. మన దేశ విత్తన సంపత్తిని కాపాడుకుందాం అని అన్నారు. రాఖీలోని విత్తనాలను ఎక్కడైనా నాటితే పుట్టుకొచ్చే మొక్కలు వారి మమతానుబంధాలకు చిహ్నంగా పెరుగుతాయి. వాటిని చూసినప్పుడల్లా ఆనందం కలుగుతుంది. అంతేకాక వేలాది సంవత్సరాల నుండి మన తూర్పుకనుమల్లోనూ లంకల్లోనూ పండించిన పంటలకు చెందిన కూరగాయలూ, ఆకు కూరలకు చెందిన విత్తనాలూ, అలాగే పర్యావరణ పరిరక్షణకు ఉపకరించే, పక్షులు గూళ్ళు పెట్టుకునేందుకు వీలున్న, ఎక్కువగా ఆక్సిజన్ విడుదలచేసే, పగలూ రాత్రీ ఆక్సిజన్ విడుదల చేసే, కార్బన్ డై ఆక్సైడ్‌ను అధికంగా పీల్చుకునే, గాలిని శుద్ధి చేసే, ధూళికి అడ్డుకట్ట వేసే చెట్ల విత్తనాలతో రాఖీలు తయారు చేయడం ద్వారా మన ఆరోగ్యానికీ, పర్యావరణ పరిరక్షణకూ, సమస్త జీవావరణ పరిరక్షణకూ, భూగర్భ జలాలను పెంపొందించేందుకూ తోడ్పడతాయి. అందుకే మనమంతా ఆరోగ్యకరమైన, మరింత ఆనందదాయకమైన ఈ కార్యక్రమంలో పాలుపంచుకుందాం. ప్రతి ఒక్కర్నీ చైతన్యవంతు లయ్యేందుకు తోడ్పడదాం. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు 8897472088, 7382420996, 7207835806 నెంబర్లకు మీ పేరూ, వివరాలను నేరుగా లేదా ఎస్.ఎమ్.ఎస్ ద్వారా సంప్రదించ వలసిందిగా కోరుతున్నాం.

ఈ కార్యక్రమంలో పిఎమ్‌వి కార్యకర్తలు జె.రాజేశ్వరి, పి.వి.శిరీష, ఐ.బాలశిరీష, బి. ప్రవీణ, జి. కనకదుర్గ, వి.లావణ్య, కె. మల్లిక, జె. లిఖిత, బి. దుర్గాదేవి, కె. షణ్ముఖ కుమార్, జి. అనిరుధ్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

# వైఎస్ జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రకు ముస్లిం సోదరుల మద్దతు ...



కంచరపాలెం : పాయకరావుపేట లో వై.ఎస్ .ఆర్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు వైఎస్ జగన్ చెపట్టిన ప్రజా సంకల్ప యాత్ర కు మద్దతు గా విశాఖ నగర వైసీపీ ప్రచార కమిటీ అధ్యక్షుడు బర్కత్ అలీ ఆధ్వర్యంలో విశాఖ నుండి 300 మంది ముస్లింలు బయల్దేరారు

ఈ కార్యక్రమం ను విశాఖ ఉత్తర నియోజకవర్గం సమనవ్య కర్త కె.కె.రాజు వైసీపీ ముస్లిం రాష్ట్ర నాయకులు ఫారూఖ్ జండా ఉపి ర్యాలీ ని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో వైసిపి 40 వార్డు అద్యక్షుడు గుజ్జు వెంకట రెడ్డి 32 వ వార్డు ప్రెసిడెంట్ కె.వి.బాబా మరియు వైసిపి నాయకులు షేక్ బాబ్జి. చిరంజీవి. రామారావు.

ముస్లిం నాయకులు సబిర్. గౌస్. మున్నా.ఖాన్. టి.బాబా. యూసఫ్. ఉమర్. మరియు ముస్లింలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గున్నారు .

## వరద బాధితుల నిమిత్తం కమాండ్ కమ్యూనికేషన్ సెంటర్ ఏర్పాటు

విశాఖపట్నం : కేరళ రాష్ట్రంలో తుపాను/ వరదల కారణంగా తీవ్ర ఆర్థిక నష్టం కలిగియున్నందున అక్కడి వరద బాధితులకు ఆర్థిక సహాయం అందచేయు నిమత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు వరద బాధితులకు విరాళాల సేకరణకు గాను జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం కమాండ్ కమ్యూనికేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది. టోల్ ఫ్రీ నెం. 180042500002నందు ప్రత్యేకసెల్ ఏర్పాటు చేయడం జరిగిందని విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ పేర్కొనడం జరిగింది. కేరళ రిలీఫ్ ఫండ్ పేరున డ్రాఫ్ట్ లేదా చెక్ రూపంలో అందచేయవచ్చునని తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మహారాణి పేట బ్రాంచ్‌నందు కలెక్టర్, కేరళ రిలీఫ్ ఫండ్ పేరున చెల్లించాలని తెలిపారు. నగదు రూపంలో గాని, లేదా వస్తు రూపంలో గాని ఎట్టి పరిస్థితులలోనూ స్వీకరించబడవని తెలిపారు.

# గోపాలపట్నంలో 56వ ఎమ్‌పిఎమ్ ట్రస్టు వైద్య శిబిరం



గోపాలపట్నంః రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి మంగళవారం 68వ వార్డు గోపాలపట్నంలో 56వ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా డాక్టర్.ఎం.వి.వి.ఎస్.మూర్తి ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు.ఈ శిభిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీలసమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. గోపాలపట్నంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికలలో ఆధికశాతం మంది కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నాట్లు వైద్యలు గుర్తించారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా మంగళవారం 250 మందికి దంత పరీక్షలు, 200మందికి కంటి వైద్య పరీక్షలు, 230 మంరికి స్త్రీ సంబంధిత పరీక్షలు, 200 మందికి సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయుకులు ఆర్.కొండలరావు, బొత్స శ్రీనివాసు, బంగారు తులసిరావు, జే.శ్రీనివాస్‌రావు, పి.మంగలక్ష్మి ట్రస్ట్ నిర్వాహకులు దేవారెడ్డి, పి.వి.రామారెడ్డి, శంకరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనవ్యర్థాల నిర్వహణకు కార్యాచరణ రూపొందించండి

**మరింత అంకితభావంతో కృషి చేసి ఆశించిన లక్ష్యం నెరవేర్చండి**
**నైట్ స్వీపింగ్, నిరంతర బీచ్ క్లీనింగ్ ద్వారా స్వచ్ఛ విశాఖ**
**జివిఎంసి కమిషనర్ హరినారాయణ్**



విశాఖపట్నం - ఇండోర్ తరహాలో ఘనవ్యర్థాల నిర్వహణకు రూపొందించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. 2019 స్వచ్ఛ సర్వేక్షణ్ నిబంధనలు, ఘనవ్యర్థాల నిర్వహణ కు సంబంధించి అధికారులతో (సోమవారం) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2018 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ర్యాంక్ సాధనలో వెనుకబడడం పట్ల లోపాలున్నాయని, వాటిని సరిదిద్దుకొని లక్ష్య సాధన గావించాలని పేర్కొన్నారు. మరింత అంకిత భావంతో కృషి చేసి ఆశించిన లక్ష్యంనెరవేర్చాలని పిలుపునిచ్చారు. ప్రజలు, అధికారులు, సిబ్బంది ఆలోచనా విధానంలో మార్పు రావాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. 2019 స్వచ్ఛ సర్వేక్షణ్ నిబంధనలు, శతశాతం డోర్-టు-డోర్ చెత్తసేకరణ, సోర్స్ సెగ్రిగేషన్ నిర్వహించడం ద్వారా స్వచ్ఛ విశాఖ ర్యాంక్ మెరుగుపరచుకోవాలని కోరారు. కంపోస్టింగ్, ఓడిఎఫ్, ఓడిఎఫ్+, ఓడిఎఫ్ ++ ద్వారా ఆశించిన లక్ష్యం సాధించాలని పేర్కొన్నారు. మరింత ప్రణాళికా బద్ధంగా ఘనవ్యర్థాలు నిర్వహించాలని సూచించారు. జోన్ల వారీగా, వార్డుల వారీగా కార్యాచరణను పిన్‌పాయింట్‌గా రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. కార్యాచరణ వివరాలు, అమలుపై వారం రోజులలోగా సమర్పించాలని కోరారు. నైట్‌స్వీపింగ్, నిరంతర బీచ్‌క్లీనింగ్ ద్వారా స్వచ్ఛ విశాఖకు దోహదపడాలని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్టులు) టి.సకలారెడ్డి, పి.డి.యుసిడి డి.శ్రీనివాసన్, సి.యం.ఓ.హెచ్ డా.ఎ.హేమంత్, అందరు యస్.ఇలు, ఇ.ఇలు జోనల్ కమిషనర్లు, ఏ.యం.ఓ.హెచ్‌లు, ఏపిడిలు పాల్గొన్నారు.

## సంధ్య మృతిపై సమగ్ర విచారణ జరపాలి

దేవరాపల్లి : కె .కోటపాడు మండలం ఆర్లి కొళ్లపారం లో వెంకటరాజపురానికి చెందిన నర్సింగ్ విద్యార్థిని లెక్కల సంధ్య మృతికి కారకులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి .వెంకన్న ,మండల కార్యదర్శి సి హెచ్ .రాజు ,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కాటపల్లి అప్పారావు డిమండ్ చేశారు .స్థానిక సి ఐ టి యు కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మట్లాడారు .వరసకు చెల్లెలైన సంధ్యను మాయమాటలు చెప్పి లొంగదీసుకుని పథకం ప్రకారం హతమార్చి ఎవరికి తెలియకుండా పూడ్చి వేయడం కోసం ప్రయత్నం చేసారంటే ..ఖచ్చితంగా హత్య చేసిఉంటారని అరోపించారు .పోలిస్ ఉన్నతాధికారుల సమగ్ర విచారణ జరిపితే అసలు డోసులు పట్టుబడతారని అన్నారు .దోషులని గుర్తించి వెంటనె అరెస్టు చేయలని లేదంటే మహిళలు ,విద్యార్థులతో అందోళన చెపడతామని వారు హెచ్చరించారు

# రహదారులు, కాలువల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

- పి.యం.పాలెం కార్‌షెడ్ కూడలి వద్ద గ్రావెల్ రోడ్ నిర్మించండి
- అపారిశుధ్యానికి కనకమహాలక్ష్మి ఫౌండరీ వర్క్‌కు రెండు వేలు జరిమానా
- ఓపెన్ పాయింట్స్ లేకుండా చూడండి
- ఆర్.టి.సి కాలనీలో రహదారి, డ్రెయిన్‌ల ఏర్పాటు
- పార్కులోని పొదలు తొలగించి వినియోగంలోకి తెండి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: పి.యం.పాలెం, ఆర్.టి.సి కాలనీలలో రహదారులు, డ్రెయిన్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కో న్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన ఒకటవజోన్ 4వ, 5వ వార్డులలో పర్యటించి పలుసూచనలు చేశారు. కార్‌షెడ్ కూడలిలో కాలు వలు లేవని, రహదారి ఏర్పాటు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేయగా ప్లాన్ ప్రకారం పరిశీలించాలని ఏసిపి మధుసూదన్ ను ఆదేశించారు. అదేవిధంగా త్రాగునీటి సరఫరాకు కొళాయి వేయాలని కోరగా అమృత్ పథకం క్రింద ఏర్పాటు చేస్తామని కొద్ది రోజులు వేచి చూడాలని పేర్కొన్నారు.

అక్కడ ఖాళీ స్థలంలో పొదలు పెరిగి ఉండడంతో వాటిని తొలగించాలని పేర్కొన్నారు. కనకమహాలక్ష్మి ఫౌండరీ వర్క్‌షాపునకు అపారిశుధ్యం దృష్ట్యా రెండు వేలు జరిమాన విధించాలని ఆదేశించారు. పారిశుధ్యం నిర్వహణ సరిగాలేనందున యస్.ఐ పి.సత్యనారాయణకు మెమో జారీ చేసి వారం రోజుల జీతం ఆపాలని పేర్కొన్నారు. ఓపెన్ పోగులు లేకుండా చూడాలని కోరారు. పందుల బెడద ఎక్కువగా ఉందని పేర్కొనగా స్పెషల్ డ్రైవ్ పెట్టి చర్యలు తీసుకోవాలని ఏ.యం.ఓ.హెచ్ డా. యస్.జయరాం ను ఆదేశించారు.

సంపత్‌నగర్ కాలనీ, సాయిప్రియరిసార్ట్స్ కాలనీ, ఆర్.టి.సి కాలనీలలో పర్యటించి పలుసూచనలు చేశారు.

ఆర్.టి.సి కాలనీలో రోడ్ ఏర్పాటు చేస్తామని, కాలువలలో మురుగు లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

# ఉచిత కంటివైద్య శిబిరం

చోడవరం : శ్రీబాల గణపతి సేవా సంఘం వారి ఆధ్వర్యములో శంకర్ ఫౌండేషన్ వారి వైద్య పర్యవేక్షణలో మంగళవారం హర్డింగ్ రెస్ట్ హౌస్ లో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది, 122 మందికి ఉచితముగా కంటి పరీక్షలు నిర్వహించారు. కనక మహాలక్ష్మి కో అపరేటివ్ బాంక్ శ్యామ్ కుమార్ వారి ఆర్ధిక సహాయముతో 25 మందికి ఆపరేషన్ నిమిత్తం శంకర్ ఫౌండేషన్ విశాఖపట్నం తరలించి ఆపరేషన్ చేయించదలచారు. ఈ కార్యక్రమములో శంకర్ ఫౌండేషన్ స్టాఫ్ డాక్టర్ సిహెచ్. చందన, కాంప్ కో ఆర్డినేటర్ జోగరావు, ఎజిఎం. రమేష్ కుమార్, నీలవేని, ప్రమీల, యమున, వెంకటరమణ పాల్గొన్నారు.



***వజ్ర సంకల్పంతో ప్రజాసంకల్ప యాత్ర చేస్తున్న వై.సి.పి అధినేత వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారిని నిన్న అనగా విశాఖ జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం కోటవరుట్లలో కలుసుకున్న విశాఖ వై.ఎస్.ఆర్.సి.పి యువజన అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ. జననేత జగన్ మోహన్ రెడ్డి గారు వేళా కిలోమీటర్లు అనితరసాధ్యమైన పాదయాత్ర చేస్తూ కూడా చెరగని చిరునవ్వుతో అడుగులు వేస్తూ ప్రజలకి, పార్టీ కార్యకర్తలకి నేను అండగా ఉంటాను అంటూ భరోసాని ఇస్తూ అడుగులు వేశారు. విశాఖ నగరంలో ఉన్న యువత యొక్క సమస్యల గురించి జగన్ గారికి వివరించారు కొండా రాజీవ్ గాంధీ.***


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**వాల్తేరు డివిజన్ నందు కేటరింగ్ సర్వీసులు ఏర్పాటు**

టెండరు ప్రకటన నెం. WCF/1/Catg.Stalls/GMU/DEF/Notification/WAT/18, తేదీ. 17.08.2018

వ.నెం.: 01 స్టేషన్ పేరు: కొత్తవలస, స్టేషన్ క్యాటగిరి: D, స్టాల్ రకం: క్యాటరింగ్ స్టాల్ (GMU మహిళలు), ప్లాట్ ఫారం నెం. 01.
అయిదు సంవత్సరాలకు రిజర్వు ధర: ₹ 1,75,000.00.

వ.నెం.: 02 స్టేషన్ పేరు: దొంకినవలస, స్టేషన్ క్యాటగిరి: E, స్టాల్ రకం: క్యాటరింగ్ స్టాల్ (GMU మహిళలు), ప్లాట్ ఫారం నెం. 01.
అయిదు సంవత్సరాలకు రిజర్వు ధర: ₹ 1,50,000.00.

వ.నెం.: 03 స్టేషన్ పేరు: లక్ష్మీపూర్ రోడ్, స్టేషన్ క్యాటగిరి: E, స్టాల్ రకం: క్యాటరింగ్ స్టాల్ (GMU మహిళలు), ప్లాట్ ఫారం నెం. 01.
అయిదు సంవత్సరాలకు రిజర్వు ధర: ₹ 1,62,500.00.

వ.నెం.: 04 స్టేషన్ పేరు: గుణుపూర్, స్టేషన్ క్యాటగిరి: F, స్టాల్ రకం: క్యాటరింగ్ స్టాల్ (GMU మహిళలు), ప్లాట్ ఫారం నెం. 01.
అయిదు సంవత్సరాలకు రిజర్వు ధర: ₹ 1,50,000.00.

వ.నెం.: 05 స్టేషన్ పేరు: పార్వతీపురం టౌన్, స్టేషన్ క్యాటగిరి: D, స్టాల్ రకం: క్యాటరింగ్ స్టాల్ (GMU), ప్లాట్ ఫారం నెం. 02.
అయిదు సంవత్సరాలకు రిజర్వు ధర: ₹ 2,81,600.00.

వ.నెం.: 06 స్టేషన్ పేరు: నౌపడ, స్టేషన్ క్యాటగిరి: D, స్టాల్ రకం: క్యాటరింగ్ స్టాల్ (GMU), ప్లాట్ ఫారం నెం. 01.
అయిదు సంవత్సరాలకు రిజర్వు ధర: ₹ 1,75,000.00.

వ.నెం.: 07 స్టేషన్ పేరు: కోటబొమ్మాళి, స్టేషన్ క్యాటగిరి: D, స్టాల్ రకం: క్యాటరింగ్ స్టాల్ (GMU-స్వాతంత్ర్య సమరయోధులు/యుద్ధ వితంతువులు మరియు రైల్వే ఉద్యోగుల వితంతువులు), ప్లాట్ ఫారం నెం. 01.
అయిదు సంవత్సరాలకు రిజర్వు ధర: ₹ 1,75,000.00.

వ.నెం.: 08 స్టేషన్ పేరు: సీతానగరం, స్టేషన్ క్యాటగిరి: E, స్టాల్ రకం: క్యాటరింగ్ స్టాల్ (GMU-స్వాతంత్ర్య సమరయోధులు/యుద్ధ వితంతువులు మరియు రైల్వే ఉద్యోగుల వితంతువులు), ప్లాట్ ఫారం నెం. 01.
అయిదు సంవత్సరాలకు రిజర్వు ధర: ₹ 1,50,000.00.

వ.నెం.: 09 స్టేషన్ పేరు: హరిశ్చంద్రపురం, స్టేషన్ క్యాటగిరి: F, స్టాల్ రకం: క్యాటరింగ్ స్టాల్ (GMU-శారీరక దివ్యాంగులు), ప్లాట్ ఫారం నెం. 01.
అయిదు సంవత్సరాలకు రిజర్వు ధర: ₹ 1,50,000.00.

వ.నెం.: 10 స్టేషన్ పేరు: చీపురుపల్లి, స్టేషన్ క్యాటగిరి: D, స్టాల్ రకం: క్యాటరింగ్ స్టాల్ (GMU), ప్లాట్ ఫారం నెం. 01.
అయిదు సంవత్సరాలకు రిజర్వు ధర: ₹ 1,62,500.00.

బయానా: ₹ 25,000.00 (అన్ని వ. నెం. కొరకు), బిడ్ డాక్యుమెంట్ ఖరీదు: ₹ 2,950.00 (అన్ని వ. నెం. కొరకు).
బిడ్ ముగింపు తేదీ & సమయం: 27.09.2018న 1500 గంటల వరకు, బిడ్ తెరచు తేదీ & సమయం: 27.09.2018న 1530 గంటలకు.
బిడ్ డాక్యుమెంట్లు లభించు చోటు: డివిజనల్ రైల్వే మేనేజర్ (కమర్షియల్) వారి కార్యాలయం, వాల్తేరు డివిజన్, ఈస్ట్ కోస్ట్ రైల్వే, దొండపర్తి, విశాఖపట్నం పోస్టు, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్-530004 వారి నుండి 27.08.2018 నుండి 26.09.2018 వరకు ఏ పని దినమునైన 1000 గంటలు -1700 గంటలు మధ్య పొందవచ్చును.
పూర్తి వివరములు లభించు వెబ్‌సైట్: www.eastcoastrail.indianrailways.gov.in ఇంటర్నెట్ నుండి పొందిన టెండరు డాక్యుమెంట్లలో ఏదైన వ్యత్యాసమున్నచో ఈ కార్యాలయం నందు లభించే మాస్టరు కాపీతో సరిచూసుకోవలెను మరియు టెండరు దారు(లు) అందుకు కట్టుబడి ఉండాలి. ఇందుకు సంబంధించి ఎలాంటి క్లెయిమ్‌లు పరిశీలించబడవు.
సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, వాల్తేరు
PR-327/J/18-19



**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**ఇంజనీరింగ్ పనులు**

1) టెండరు ప్రకటన నెం. eT-HQ-WAT-11-2018, తేదీ. 13.08.2018

పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ ఎస్టేట్-I /వాల్తేరు యొక్క సీనియర్ సెక్షన్ ఇంజనీరు (వర్క్స్/ఈస్ట్/వాల్తేరు వారి పరిధీ నందు జైలు ఏరియా వద్దనున్న స్టాఫ్ క్వార్టర్స్‌లో మిసిలేనియస్ రిపేర్లు అనగా కారుతున్న RCC పై కప్పులు నివారించటం, పాడయిన చోట్ల రీప్లాస్టరింగ్ చేయటం, లోపపూరిత RCC సన్‌షేడ్స్ రీకాస్టింగ్, ఫ్లోరింగ్స్, మురుగుదొడ్లు వంటగదులు, ప్లింత్ సంరక్షణ, మస్కిటోప్రూఫ్ నెట్‌లాన్‌మెష్ వగైరా రిపేర్లు వంటివి.
పని విలువ సుమారు: ₹ 1,01,92,994.50, బయానా: ₹ 2,00,970/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 10 (పది) నెలలు.

2) టెండరు ప్రకటన నెం. eT-HQ-WAT-12-2018, తేదీ. 13.08.2018

పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ ఎస్టేట్-I /వాల్తేరు వారి పరిధిలోని లోకో షెడ్ ఏరియా, విశాఖపట్నం వద్ద ట్రాక్ మిషన్ యొక్క నిర్వహణ కొరకు సెటిలైట్ డిపో వంటి సివిల్ ఇంజనీరింగ్ పనులు నిర్వర్తించుట.
పని విలువ సుమారు: ₹ 1,61,17,090.19, బయానా: ₹ 2,30,590/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 06 (ఆరు) నెలలు.

టెండరు ముగింపు తేదీ & సమయం: (అన్ని టెండర్లుకు) 25.09.2018న 1330 గంటలు
ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.
సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.
పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
డివిజనల్ రైల్వే మేనేజరు (ఇంజనీరింగ్), వాల్తేరు
PR-324/J/18-19

# విజయభాను

## సంపాదకీయం

### ప్రజాపునాది

పాకిస్థాన్ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన ఇమ్రాన్‌ఖాన్ ముందు ముళ్ళబాట పరుచుకొని ఉన్నది. విఫల రాజ్యంగా మారిన పాకిస్థాన్‌ను గట్టెక్కించడం ఆయన ఎదుర్కొనే పెద్ద సమస్య. అయితే పాకిస్థాన్‌లో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నమాటే కానీ, నిజంగా ఇమ్రాన్‌ఖాన్ పాలిస్తారా లేక సైన్యం బ్యాక్‌సీట్ డ్రయివింగ్ చేస్తుందా అనేదే గమనించవలసిన విషయం. ఇమ్రాన్‌ఖాన్ మంత్రివర్గంలోని 21 మందిలో 12 మంది గతంలో సైనిక నియంత ముషార్రఫ్ ప్రభుత్వంలో కీలక బాధ్యతలు పోషించిన వారే కావడం గమనార్హం. అంటే ఇమ్రాన్‌ఖాన్‌ను ముందు పెట్టుకొని అదే సైనిక వ్యవస్థ చక్రం తిప్పుతుందనేది కనబడుతూనే ఉన్నది. ఇమ్రాన్ ఖాన్ అధికారానికి వచ్చిందే సైన్యం మద్దతుతో. అటువంటిది ఇమ్రాన్ సైన్యాన్ని ధిక్కరించడం ఇప్పట్లో సాధ్యమయ్యేది కాదు. ఇమ్రాన్ సైన్యానికి తలొగ్గి నడుచుకున్నంత కాలం ఆయనకు ఇబ్బంది ఉండదు. ఆయన తన పాలనతో ప్రజామోదం పొందితే రాజకీయంగా స్థిరపడవచ్చు. కానీ ఆయన జనరంజకమైన నిర్ణయాలు అనుసరించడానికి సైన్యం అనుమతించదు. ఇమ్రాన్ రాజకీయంగా స్థిరపడితే తమ పరిస్థితి ఎట్లా ఉంటుందో సైనికాధికారులకు అనుభవమే. ముషార్రఫ్‌పైనే విచారణ జరిపించిన సందర్భం ఉన్నది. గత పదేండ్లలో- ఒక పర్యాయం పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ ప్రభుత్వాన్ని, మరోసారి పాకిస్థాన్ ముస్లిం లీగ్ (నవాజ్) పాలనను చవి చేసిన సైనికాధికారులు ఇప్పుడు ఇమ్రాన్‌ను ముందుపెట్టి పాలనను చేజిక్కించుకున్నారు. ఇమ్రాన్ తాను స్థిరపడటానికి ఏ చిన్న ప్రయత్నం చేసినా ఆయనకు సైన్యంతో ఘర్షణ తప్పదు. సైన్యానికి అధికారం ఉంటుందే తప్ప జవాబుదారీతనం ఉండదు. దేశాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించే బాధ్యతను ఇమ్రాన్ స్వీకరించక తప్పదు. ఇమ్రాన్ ఖాన్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తన పాలనకు సంబంధించిన స్పష్టమైన ఎజెండా ప్రకటించారు. పాకిస్థాన్ అప్పుల ఊబిలో ఉన్న విషయాన్ని గుర్తిస్తూ ఆర్థిక సంస్కరణలు చేపడుతానని ప్రకటించారు. పాకిస్థాన్‌కు దాదాపు 28 లక్షల కోట్ల (పాకిస్థాన్ రూపాయల) అప్పు ఉన్నది. అప్పు తీర్చడానికి కొత్త అప్పులు చేయవలసిన దుస్థితి ఏర్పడ్డది. దీనిని చక్కదిద్దడానికి పెద్ద ఎత్తున పన్నులు విధించక తప్పదు. అందుకే ఇమ్రాన్ అధికారం చేపట్టిన వెంటనే పన్నుల సంస్క రణలు చేపడు తానని ప్రకటించారు. పొదుపు చర్యలు తీసుకుంటామ ని కూడా అన్నారు. అంటే అంతో ఇంతో ఉన్న సంక్షేమ కార్యక్రమాలకు కత్తెర పడుతుంది. భారీ ఎత్తున ఆర్థిక సంస్కరణలు చేపట్టే సూచనలు ఉన్నాయి. ఈ చర్యలన్నీ సామాజిక సంక్షోభానికి దారి తీయవచ్చు. ఇమ్రాన్ సైన్యం తోడ్పాటుతో గద్దె ఎక్కిన విషయం బహిరంగ రహస్యం. అందువల్ల ఒక నాయకుడిగా విశ్వసనీయత సంపాదించుకోవడం అంత సులభం కాదు. ఈలోగా ఆర్థిక సంస్కరణలు సంక్షోభాన్ని సృష్టిస్తే, ఇమ్రాన్ బదనాం అవుతారు. ఇప్పటికీ ప్రతిపక్ష నేత నవాజ్ షరీఫ్ పట్టు రాజకీయాలలో గట్టిగానే ఉన్నది. ఎగువసభలో ప్రతిపక్షాలదే మెజారిటీ. దిగువ సభలో చిన్న పార్టీల మద్దతుతో స్వల్ప ఆధిక్యం మాత్రమే ఉన్నది. రాజకీయంగా బలహీనంగా ఉన్న ఇమ్రాన్ సైన్యం మద్దతుతో నెట్టుకురావడం కన్నా తన స్థానాన్ని పదిలపరుచుకోవడానికి ప్రయత్నించడమే మంచిది. పాకిస్థాన్ మానవాభివృద్ధి సూచికలో దిగజారిపోయి ఉన్న విషయాన్ని కూడా ఇమ్రాన్ ఖాన్ ఇటీవలి తన ప్రసంగంలో గుర్తించారు. ఆరోగ్యం, విద్య మొదలైన అంశాలపై దృష్టి సారిస్తానని కూడా ఆయన అన్నారు. కానీ ఆర్థిక సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాల మధ్య సమతుల్యతను సాధించడం అంత సులభం కాదు. విదేశాంగ విధానం కూడా ఇమ్రాన్‌ఖాన్‌కు పెద్ద సవాలు. పాకిస్థాన్ భౌగోళిక ప్రాధాన్యం దృష్ట్యా, ఆర్థిక తోడ్పాటు అందించాలనే విధానాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆమోదించడం లేదు. లాభనష్టాలే ట్రంప్‌ను నడిపిస్తాయి. మరోవైపు చైనాపై ఆధారపడినా ప్రమాదకరమే. శ్రీలంకకు అప్పులు ఇచ్చి తన చెప్పుచేతల్లోకి తెచ్చుకున్న చైనా పాకిస్థాన్‌కు కూడా అదే గతి పట్టిస్తుందనే ఆందోళన వ్యక్తమవుతున్నది. ఉగ్రవాదం పాకిస్థాన్‌ను పీడిస్తున్న మరో భయానక సమ స్య. ఉగ్రవాదాన్ని అణిచివేయాలంటే, పాకిస్థాన్ సైన్యం ఎంత వరకు సహకరిస్తుందో చెప్పలేని పరిస్థితి ఉన్నది. అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్లు అంతకంతకూ బలపడుతున్నారు. అమెరికా కూడా తాలిబన్లతో చర్చలకు దిగక తప్పని పరిస్థితి ఏర్పడుతున్నది. అఫ్ఘానిస్థాన్ పరిణామాలు పాకిస్థాన్‌పై ప్రభావం చూపుతాయి. ఎన్ని సమస్యలు చుట్టుముట్టినా ఇమ్రాన్‌కు మిగిలిన ఏకైక మార్గం రాజకీయంగా స్థిరపడి ప్రజా పునాదిని స్థిరపరుచుకోవడం.

## జిపిఎఫ్ దరఖాసులకు మోక్షం: జిల్లా కలెక్టర్ సమీక్ష



విజయనగరం: జిల్లాలో జనరల్ ప్రొవిడెంట్ ఫండ్ జి.పి.ఎఫ్ దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ డా. ఎం.హరిజవహర్‌లాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తన ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ జి.పి.ఎఫ్. దరఖాస్తులు చేసుకున్న ఉద్యోగులు ఇబ్బందులుపడుతున్నారని తన దృష్టికి వచ్చిందని ఉద్యోగుల సంక్షేమం చూడవలసిన బాధ్యత ఉందని వారి ఇబ్బందులు తొలగించేందుకు తీసుకోవలసిన చర్యలు సూచించాలని అన్నారు. జనవరి నుంచి ఇప్పటి వరకు జి.పి.ఎఫ్ విత్‌డ్రా కొరకు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు. ఎంతమందికి విత్‌డ్రా అయింది. ఇంకా ఎంతమంది పెండింగ్‌లో ఉన్నారో వివరాలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ జె.వెంకటరావు, డి.ట.ఇఓ ఎ.ధర్మారావుఎ.ట.ఇఓ ఆర్.ఎస్.కుమార్, ఎ.పి.ట్రజరీ సంఘం జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, కార్యదర్శి కె.సి.నాగమణి పట్టణ కార్యదర్శి కె.రామరాజు, ఉద్యోగ సంఘ ప్రతినిధులు తదితరలు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు

విజయనగరం: జిల్లా ఆసుపత్రిలో, ఘోషాసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిపై నియమించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. ఎం.హరిజవహర్‌లాల్ అధికారులనుతెలిపారు. ఈ ఆసుపత్రులలో గైనకాలజిస్టులు మూడు, అనస్థియా మూడు, డ్యూటీ మెడికల్ అధికారిఒక పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 27వ తేదీన జరగబోవు ఇంటర్వ్యూకు ఓరిజనల్ సర్టిఫికెట్లు, బయోడెటాతో హాజరుకావాలని కోరారు. పూర్తి సమాచారం కోసం జిల్లా వెబ్‌సెట్ డబ్ల్యుయుడబ్ల్యు యుడబ్ల్యుయు. విజయనగరం.ఎన్ఐసి.ఇన్ అని ఆంగ్రంలో టైపు చేసి సందర్శించి వివరాలు తెలుసుకోవాలన్నారు.

### శ్రీ గురుదేవా ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో

## వికలాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ



విశాఖపట్నం: శ్రీ గురుదేవా ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వికలాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా డా.ఇమంది శంకరరావు, పూజ మహాజన్, సమిక్ దాస్‌గుప్త, బి.సురేష్ విచ్చేసి 140మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందించారు. 50మంది వృద్ధులకు బియ్యం పంపిణీ చేశారు. చెవిటి మిషన్లు, అంధులకు పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సిబ్బంది పాల్గొన్నారని ట్రస్టు ఛైర్మన్ ఆర్.జగదీష్‌బాబు తెలిపారు.

## జనంతో కళకళలాడుతున్న ప్రజాదర్బార్లు

### ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయలేదు - ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



విశాఖపట్నం : ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కొత్త ఒరవడిని తీసుకువచ్చామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. విశాఖ దక్షిణం 15వవార్డు పరదేశమ్మ గుడి వద్ద మంగళవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటు న్నామన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయలేదన్నారు. అందుకే ప్రజా దర్బార్లు ప్రజలతో కళకళలాడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీ శివ ప్రసాద్, నున్న నాగేంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేరళ కన్నీటిపై కదలండి : వైయస్సార్ పిలుపు



విజయనగరం: ప్రకృతి విలయంతో చిద్రమైన కేరళ ప్రజలను కాపాడేందుకు అంతా నడుంబిగించాలని వైయస్సార్ పార్టీ సీనియర్ నేత , కౌన్సిలర్ ఎస్.వి.వి.రాజేష్, మండల పార్టీ అధ్యక్షులు నడిపేన శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ విరాళాలు సేకరించి జిల్లా కలెకట్రే ద్వారా అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సంగంరెడ్డి బంగారునాయుడు, జిల్లా సేవాదళ్ అధ్యక్షలు డోల బ్రహ్మారెడ్డి, యువజన విభాగం నాయకులు జి.ఈశ్వర్ కౌవిక్‌రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి జి.వి.రంగారావు తదితరలు పాల్గొన్నారు.

## కవి సమయం

### సమస్యలు

మానవ మస్తిష్కం ఆందోళనలు, ఆవేదనలు
ఆలోచించకపోతే ఏమీ లేదు
ఆలోచిస్తే అన్నీ సమస్యలమయం
రాజకీయ, ఆర్థిక, విద్య, వైద్యరంగాలు
ఏదైతేనేమి అన్ని రంగాలు అస్తవ్యస్తం
నిరాశ నిస్పృహలు, సమస్యల వెతలు
బడా పరిశ్రమల ధాటికి చిన్న పరిశ్రమలు క్లోజ్
ప్రైవేటు పాఠశాలలు మూతబడ్డాయి
ప్రైవేటు, కార్పొరేటు వైద్యాలయాలు
ధనవంతులకు అందుబాటు, బడుగులకు దూరం
ప్రభుత్వ ఆసుపత్రులులో మందులు కొరత
డాక్టర్ల నిర్లక్ష్యం రోగుల ప్రాణాలు హరీ
ప్రశ్నిస్తే, నిలదీస్తే అరెస్టులు కేసులు
'మేడే'లు వస్తుంటాయి, పోతుంటాయి
కార్మికులకు రక్షణ కరువైన కార్మిక చట్టాలు
గ్యారంటీలేని కార్మికుల జీవితాలు
ఉపాధి దొరకని వలస కూలీలు
పాలక పార్టీలు కిరాయి కార్యకర్తలుగా మారారు
ఎటుచూసినా పేదల జీవితం అంధకారమే.

... కవితా రచన
తుంపాల శ్రీరామమూర్తి
సెల్ నెం : 9440260280

## పంచాంగం

మాసం : శ్రావణ ; తిథి : ఏకాదశి ఉ.8.25; పూర్వాషాఢ రా.5.02; మ.వ.1.13ల 2.58. | బుధవారం 22-08-2018

**మేషం** : పెద్దల ఆరోగ్య సమస్యలను అశ్రద్ధ చేయరాదు. బ్యాంకు వ్యవహారాలు అనుకూలిస్తాయి. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. విద్యార్థులకు ప్రింటింగ్ రంగాలవారికి సదావకాశాలు లభిస్తాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో పునరాలోచన అవసరం. బంధువులను కలుసుకుంటారు. **వృషభం:** కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగస్తులు, ఒత్తిళ్ళు, ఆకర్షణలకు దూరంగా ఉండటం అన్నివిధాలా క్షేమదాయకం. మీ శ్రీమతి సూటిపోటి మాటలు అసహనం కలిగిస్తాయి. దైవ సేవా కార్యాక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. అనుకోకుండా నిరుద్యోగుల యత్నాలు ఒక కొలిక్కి రాగలవు. **మిధునం** :బ్యాంకు వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. వీలైనంతవరకు మీ పనులు మీరే చూసుకోవటం ఉత్తమం. ఆదాయాన్ని కన్నా ఖర్చులు అధికంగా ఉంటుంది. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునారాలోచన మంచిది. విద్యార్థినులకు ఒత్తిడి ఆందోళనలు ఎదుర్కొంటారు. **కర్కాటకం**:వ్యాపారవేత్తలు ప్రస్తుత పరిస్థితిని కొనసాగ నివ్వడం మంచిది. ప్రముఖులను కలుసుకుంటారు. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. ప్రింటింగ్ రంగాలవారికి సదవకాశాలు లభిస్తాయి. మీ సంతానం మొండివైఖరి మీకెంతో చికాకు కలిగిస్తుంది. హామీలు చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. **సింహం** :విద్యార్థులు తోటి విద్యార్థులతో విందులు, వేడుకలలో పాల్గొంటారు. అవసరానికి సరిపడ ధనం సమకూరుట వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. మీ అవసరాలకు కావలసిన ధనం సమయానికి సర్దుబాటు అవుతుంది. ప్రైవేట్ ఫైనాన్సు సంస్థలో పొదుపు చేయటం మంచిది కాదని గమనించండి. **కన్య** : పెద్దల జోక్యంతో అనుకోకుండా ఒక సమస్య సానుకూలమవుతుంది. పంతాలకు పోకుండా బంధువులతో ఆదరంగా మెలగండి. బంధుమిత్రుల కలయికతో ఉత్సాహం చోటుచేసుకుంటుంది. దంపతుల మధ్య మనస్పర్థలు తలెత్తుతాయి. స్త్రీలకు షాపింగ్ విషయాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళకువ అవసరం. **తుల** : ఆత్మీయుల నుంచి అందిన ఆహ్వానం మిమ్ములను ఇరకాటానికి గురిచేస్తుంది. విలాసవస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. చేతి వృత్తులు, చిరు వ్యాపారులకు అన్నివిధాలా కలిసివస్తుంది. ప్రయాణాలలో ఇబ్బందులు తలెత్తుతాయి. నిరుద్యోగలకు రాతపరీక్షలు, ఇంటర్వ్యూలు సత్ఫలితాలనిస్తాయి. **వృశ్చికం** : పాత మిత్రులను కలిసి వారికి శుభాకాంక్షలు అందజేస్తారు. నూతన పరిచయాలు ఉత్సాహాన్నిస్తాయి. ఉద్యోగస్తులకు పైఅధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. నూతన వస్త్రప్రాప్తి ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. రుణ విముక్తులు కావడంతో మానసికంగా కుదుటపడతారు. **ధనుస్సు** :రాజకీయ నాయకులు పార్టీ సభ్యులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు. సంఘంలో మీ స్థాయి పెరుగును. పెద్దల ఆరోగ్యం కుదుటపడుతుంది. వ్యాపారరీత్యా దూరప్రయాణాలు చేస్తారు. **మకరం** :ఆర్థికంగా ఎదగాలనే మీ ఆశయం నిదానంగా ఫలిస్తుంది. కుటుంబీకులతో కలిసి విందులు, వినోదాలు, సమావేశాలు ఉల్లాసంగా కలిగిస్తాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరుస్తారు. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తారు. ధనం చేతిలో నిలబడటం కష్టమే. **కుంభం** : విద్యార్థులకు హడావుడి, తొందరపాటు తగదు. వస్త్ర, బంగారం, వెండి, లోహ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది. విందు, వేడు కలలో చురుకుగా పాల్గొని అందరిని ఆకర్షిస్తారు. కళ, క్రీడా, సాంకేతిక రంగాల వారికి ప్రోత్సాహకరం. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు, రాత పరీక్షలలో మెళకువ, ఏకాగ్రత అవసరం. **మీనం** : విందులలో పరిమితి పాటించండి. వాహనం ఇతరులకు ఇచ్చిఇబ్బందులను ఎదుర్కొంటారు.

## 'శక్తి' యాప్ ప్రారంభం

నర్సీపట్నం : విశాఖజిల్లాలో ఆవిష్కరణలో భాగంగా కాంగ్రెస్ 'శక్తి' యాప్ సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం నర్సీపట్నం కార్యాలయంలో నర్సీపట్నం ఇన్‌చార్జ్ రుత్తల శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో మాజీమంత్రి పసుపులేటి బాలరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పార్టీ కోసం మరింత కష్టపడి పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆదేశాలు ప్రకారం ప్రతి గ్రామం, మండలం, పట్టణాలలో ఈ పోస్టర్‌ను పెట్టవలసిందిగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని సామాజిక మాధ్యమాల ద్వారా పార్టీ కార్యక్రమాలు ప్రచారం చేయాలన్నారు.

జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాహుల్ గాంధీ ఆంధ్రప్రదేశ్ పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారన్నారు. రానున్న కాలం చాల కీలకమైనది అని ప్రతి ఒక్కరు గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లవలిసిన అవసరం చాలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధ, కడిమి రాము, అప్పారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మరియు ఎస్.సి. సెల్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఎస్.ఒ.ఎస్ లో ప్రధమ చికిత్స పై అవగాహన

భీమునిపట్నం : స్థానిక ఎస్.ఒ.ఎస్ విలేజ్ లో 14 మ్ లలో మధర్స్,పిల్లలకు యోగ క్షేమాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. వుయ్ కేర్ యు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో సభ్యులు ఆర్.ఎం.పి డాక్టర్ మంగా శివప్రసాద్ ప్రధమచికిత్స పై అవగాహన కల్పించారు. పిల్లలకు గాయాలపై ప్రధమచికిత్స ఏవిధంగా చేయాలో తెలియపరచారు. ఈ కార్యక్రమం లో వుయ్ కేర్ యు, సభ్యులు వెంపాడ శ్రీనివాస్ రెడ్డి ఎస్.ఓ.ఎస్. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిట్టివలస జ్యూట్ మిల్ ఐ ఎన్ టి వు సి నాయకులు సమావేశం

భీమునిపట్నం : చిట్టివలస జ్యూట్ మిల్ ఐ.ఎన్.టి.వు.సి నాయకులు సమావేశం మంగళవారం వలందపేట లో జరిగింది. ఈ నెల 13.న సర్క్యూట్ హౌస్ లో జరిగిన చర్చలు వివరాలు వరహాలరాజు వివరించారు. అలాగే ఐ.ఎన్.టి.వు.సి కార్మికులు అందరికి ఈ విషయాలు చెప్పడానికి ఈ నెల 26 ఆదివారం నాడు జనరల్ బాడీ సమావేశం లో కార్మికులకు తెలియచేయడానికి ఐ.ఎన్.టి.వు.సి నిర్ణయం తీసుకుంది. ఈ సమావేశం లో కార్మికులు అభిప్రాయాలు సూచనలు ఇవ్వాలని వరహాలరాజు కోరారు.

ఈ సమావేశం లో చిల్ల వెంకటరమణ , జీరు వెంకటరెడ్డి, సరగడ సూరిబాబు,కొయ్యి సూరిగురువులు, సరగడ శ్రీరామ్ మూర్తి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవలు సులభతరంగా పొందాండి: ముఖ్యమంత్రి సూచన

విజయనగరం: ప్రభుత్వ ద్వారా అందించే సేవలను సులభతరంగా తీసుకునే విధంగా ఉండాలని రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి వాఖకు, గ్రామానికి, మండలానికి, జిల్లాకు నిర్థిష్టమైన టార్గెట్లు ప్రకారం వాటిని చేరుకునే విధంగా అధికారులు పనిచేయాలని కోరారు. ప్రతి పని పద్ధతి ప్రకారం సైంటిఫిక్‌గా, కన్వర్జెన్సీమోడ్‌లో ముందుకు వెళ్ళాలని ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని సమర్ధవంతంగా పనిచేయాలని సూచించారు. ప్రతీ గరు, శుక్ర వారాల్లో నిర్వహించే గ్రామదర్శిని కార్యక్రమం, కుటుంబ వికాసం, సమాజ వాకాసం గురించి పనిచేయాలని కోరారు. గ్రామదర్శిని కార్యక్రమం డిసెంబర్ 1వ తేదీన జరుగుతుందని ఈ కార్యక్రమంలో ప్రజలకు అవసరమైన అన్ని కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రజల యొక్కసంత&ఋప్తి స్థాయి పెరిగే విధంగా అధికారులు పనిచేయాలన్నారు. అన్ని శాఖల యొక్క విజన్‌ను పూర్తిచేసే విధంగా పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామదర్శిని, గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్, సి.సి.రోడ్లు, గ్రామపంచాయితీ భవనాలు, మండల భవనాలు, విలేజ్ హట్స్, బి.టి.గ్రావెల్‌రోడ్లు, అంగన్‌వాడీ భవనాలు, న్యూట్రీ గార్డ్స్, వ్యవసాయ, ఉద్యానవన, అటవీశాఖ, మత్స్యశాఖ, విద్యావాఖ, పశుపంవర్ధక, వైద్య, ఆరోగ్య, ఓడిఎఫ్, శాఖలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో ఆయన మాట్లాడారు. జిల్లా నుండి కాన్ఫరెన్సులో కలెక్టర్‌తో పాటు డిఆర్ఓ జె.వెంకటరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జన జీవనసంస్కృతికి ప్రతిబింబాలు జానపదాలు - భీశెట్టి బాబ్జీ

విజయనగరం: జన జీవనసంస్కృతికి ప్రతిబింబాలు జానపదాలు అని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ అన్నారు. ఈ నెల 22న ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎలయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 105 ఆధ్వర్యంలో గురజాడ పాఠశాలలో మంగళవారం ఉదయం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ మానవుని సృజనాత్మక ప్రతిభ సుందరరూపంలో వ్యక్తమయ్యేది కళల్లోనేనని, శ్రమైక జీవన సౌందర్యాన్ని ఆవిష్కరించేవి జానపదాలేనని అన్నారు. జీవన సమరంలో సుఖదుఃఖాలను బాణీలుగా చేసుకున్న జావళీల జానపదాలు జనజీవన సంస్కృతిలో అంతర్భాగమేనని అభివర్ణించారు. ఈ సందర్భంగా ఎలయన్స్‌క్లబ్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్, గురజాడ పాఠశాల కరస్పాండెంట్ ఎం.స్వరూపలు కలిసి ప్రముఖ జానపద కళాకారులు రేలారే రేలా ఫేమ్ జానకిరామ్‌ను, డప్పు శ్రీనును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చేయూత సంస్థ అధ్యక్షులు ముడిదాపు రాము, ఎం సుభద్రాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## కేరళా బాధితులకు విరాళాల సేకరణ

నర్సీపట్నం : కేరళ బాధితులకు కోసం సిస్టర్ బ్లెస్సి టీం నిర్వహిసున్న విరాళ సేకరణ కార్యక్రమాన్ని మంగళవారం మంత్రి తనయుడు అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతీ షాపుకు వెళ్లి విరాళాలను సేకరిం చారు. అనంతరం విజయ్‌బాబు మాట్లాడుతూ తుఫానుతో అతలాకుతమైన




కేరళ ప్రజలకు మన వంతు సాయం చేసి అండగా నిలబడాల్సిన భాద్యత ఉందన్నారు. ప్రతీ ఒక్కర తమకు తోచిన రీతిలో వారికి సాయం చేయాలని పిలుపునిచ్చారు. కాగా తమ వంతు బియ్యం బస్తాలు, బట్టలను చింత కాయల విజయ్, సువర్ణ, నిహిత పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చింతకాయల రాజేష్, యువకులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం



చోడవరం : శ్రీబాల గణపతి సేవా సంఘం వారి ఆధ్వర్యములో శ్రీ శంకర్ ఫౌండేషన్ వారి వైద్య పర్యవేక్షణలో మంగళవారం హర్డింగ్ రెస్ట్ హౌస్ లో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఉదయం 8 గంటలనించి మధ్యాన్నం 2 గంటల వరకు 122 మందికి ఉచితముగా కంటి పరీక్షలు నిర్వహించిరి కనక మహాలక్ష్మి కో అపరేటివ్ బ్యాంక్ ఛైర్ శ్యామ్ కుమార్ వారి ఆర్ధిక సహాయముతో 25 మందికి ఆపరేషన్ నిమిత్తం శంకర్ ఫౌండేషన్ విశాఖ పట్నం తరలించి ఆపరేషన్ చేయించదలచిరి ఈ కార్యక్రమములో శంకర్ ఫౌండేషన్ స్టాఫ్ డాక్టర్ ఎష్ట్ర చందన,కాంప్ కో ఆర్డినేటర్ జోగరావు, ఖస్త్రఎ రమేష్ కుమార్, స్త్ర మేరీన,ఖ నీలవేని,ం ప్రమీల, యమున,ఎష్ట్ర వెంకటరమణ పాల్గొన్నారు.

కార్యక్రమ ప్రారంభోత్సవ కార్య క్రమములో గూనూరు మల్లు నాయుడు,మంతా గౌరీ శంకర్, చేకూరి శ్రీరామూర్తి రాజు, ఎస్.వి. మధు, బాలగణపతి సేవా సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమము మొత్తం బాలగణపతి సేవా సంఘం కన్వీనర్ కొడ మంచిలి గణేష్,దేవదాయ శాఖ కార్య నిర్వాహణాధికారి ఎస్‌వివి. సత్య నారాయణ వారి పర్య వేక్షణలో జరిగినది.

# కళాబృందాల ద్వారా ప్రభుత్వ పథకాలపై ప్రచారం

- గ్రామదర్శిని కార్యక్రమాల్లో ప్రభుత్వ పథకాలపై ప్రచారానికై కళాకారులకు శిక్షణ
- జిల్లా సంయుక్త కలెక్టర్-2 ఎ.సిరి



విశాఖపట్నం: గ్రామదర్శిని-నగర దర్శిని కార్యక్రమాల్లో కళాబృందాల ద్వారా ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించేందుకై కళాకారులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా సంయుక్త కలెక్టర్-2 ఎ.సిరి తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలని కళాబృందాలకు ఆమె పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల మండలి మరియు జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన కళాబృందాల ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబ వికాసం, సమాజ సంక్షేమం ద్వారానే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యం అవుతుందనే ఉద్దేశ్యంతో గత నాలుగేళ్ల నుండి రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ మాసాంతం వరకూ కళాబృందాలు ఈ ప్రదర్శనలు ఇవ్వాలని ఆమె సూచించారు.

ఈ ప్రచార కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని ఆమె కోరారు.

జిల్లా సమాచార, పౌర సంబంధాలశాఖ ఉప సంచాలకులు వి.మణిరామ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే విధంగా కళాబృందాలు మంచి ప్రదర్శనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటకశాఖ అధికారి పూర్ణిమాదేవి, కె.రామకృష్ణ, ఐ.శ్రీనివాసరావు తదితరులతో 49 కళాబృందాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

తాజా మాజీ సర్పంచ్‌లకు ఘన సత్కారం



మాజీ సర్పంచ్‌లకు సన్మానిస్తున్న దృశ్యం

నర్సీపట్నం : మండల సర్వసభ్య సమావేశం మంగళవారం సాదాసీదాగా సాగింది. తాజా మాజీ సర్పంచ్‌లకు ఎంపిపి సుకల రమణమ్మ ఘనంగా సన్మానించారు.

గురందొరపాలెం, యరకన్నపాలెం సర్పంచ్‌లు హాజరు కాలేదు. పలు శాఖల అధికారులు పరారయ్యారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖ, పోలీసు, ఫారెస్ట్, ఎక్సైజ్ అధికారులు హాజరు కాలేదు. వేముల పూడిలో మంచినీటి సరఫరాపై సభలో కొంత గందరగోళం నెలకొంది. ఎంపిడిఒ జయమాధవి, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# చంద్రన్న బీమా పంపిణీ



భీమునిపట్నం : భీమిలి డివిజన్ 22వవార్డు, ఎగువపేట లో మృతి చెందిన తోట నల్లయ్య (51) భార్య తోట గురయ్యమ్మకు తక్షణ సహాయం రూ.5వేలు భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు పంపిణి చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా ఎవరైనా చంద్రన్నభీమా, సాధికార సర్వే చేయించుకోలేని వారు వెంటనే చేయించుకోవాలనీ, రాజకీయ పార్టీలకు సంభందం లేకుండా అందరికీ వర్తిస్తుందని అన్నారు. ఇంకా ఎవరికైనా సందేహం ఉంటే భీమామిత్ర వారిని కలివాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో భీమా మిత్ర పోతిన వెంకటలక్ష్మి, నాయకులు కాసరపు నాగరాజు, పెంటపిల్లి యోగీశ్వర్రావు, కొక్కిరి అప్పన్న, వాడమొదలు సత్యారావు, గిడుతూరి శ్రీనివాస రావు, మట్టా దేవి, ,జన్మభూమి కమిటీ సభ్యులు వాసుపల్లి గరగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విఆర్ కు కంచరపాలెం సిఐ చంద్రశేఖర్

**- రౌడీ షీటర్లకు కౌన్సలింగ్ నిర్వహించడంలో అలసత్వం వహించడంతో విఆర్ కు సరెండర్ చేసిన నగర కమిషనర్ మహెష్ చంద్రలడ్డా**

**- ఇంచార్జ్ సిఐ గా గొపాలపట్నం సిఐ పైడయ్యను నియమిస్తూ ఉతర్వులు**



కంచరపాలెం : రౌడీ సిటర్లకు కౌన్సలింగ్ నిర్వహించడంలో అలసత్వం వహించినదుకు కంచరపాలెం సి.ఐ చంద్రశేఖర్ ను వి.ఆర్ కు సరెండర్ చేస్తూ నగర పొలీస్ కమీషనర్ మహెష్ చంద్ర లడ్డా ఉతర్వులు జారీచేశారు . ఈమేరకు ఇటివలే నగర పొలీస్ కమీషనర్ గా బాద్యతలు స్వీకరించి మహెష్ చంద్ర లడ్డా నగరంలో నేరాలు నియంత్రించేందుకు సంబందిత స్టేషన్ అధికారులకు స్వష్టమైన అదేశాలు జారీ చేశారు . ముఖ్యంగా ఆయా స్టేషన్ పరిదిలో ఉన్న రౌడీ సీటర్లకు ప్రతి ఆదివారం కౌన్సలింగ్ నిర్వహించా ల్సివుంది. అయితే కంచరపాలెం పొలీస్ స్టేషన్ పరిదిలో రౌడీ సిటర్లకు కౌన్సలింగ్ నిర్వహించటంలో కంచరపాలెం సి.ఐ చంద్రశేఖర్ విఫలం కావటంతో వి.అర్ కు సరెండర్ చేసినట్లు తెలుస్తుందిజ ప్రస్తుతం కంచరపాలెం ఇంచార్జ్ సి.ఐ గా గొపాలపట్నం సి.ఐ పైడయ్యను నియమించారు.

## నాతవరంలో ముమ్మరంగా వరినాట్లు

నాతవరం : నాతవరం మండలంలో వరినాట్లు ముమ్మరంగా చేస్తున్నారు. తాండవ రిజర్వాయర్ నీటిని ఈ నెల 8న ఆయకట్టుకు విడుదల చేశారు. దీంతో ఆయకట్టు పరిధి నాతవరం మండలంలో సుమారు 20వేల ఎకరాల్లో వరినాట్లు వేసుకోవడానికి రైతులు దమ్ములు చేస్తున్నారు. రైతులు ఏరువాక పనులు ముమ్మరం చేశారు.

## కోర్టు రహదారిని ఆధునీకరించాలి

యలమంచిలి రూరల్ : పట్టణంలో కోర్టుపేట కాలనీ ప్రధాన రహదారిని ఆదునీకరించాలని స్థానికులు కోరుతున్నారు. యర్రవరం వార్డు పరిధిలో కోర్టుకు వెళ్లే దారిలో రోడ్డుపై వాడుక నీరు నిలిచి పోతుండటంతో రాకపోకలు చేసేవారు. వాహన చోదకులు ఇబ్బందులు పడు తున్నారు. ప్రధానంగా తాగునీటి కుళాయిల నుంచి వచ్చే వృధా నీరంతా రోడ్డుపై నుంచే పారుతుంది. దీంతో వాహన దారులకు అవస్థలు తప్పడంలేదు. ప్రధాన రోడ్డు మీదుగానే కోర్టుకు, మూడు పాఠశాలలు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు నిత్యం రాకపోకలు చేస్తున్నారు. ఈ సమస్యను పాలకులు, మున్సిపల్ అధికారులు గుర్తించి పరిష్కరించాలని యర్రపేట వార్డు ప్రజలు కోరుతున్నారు.

## సంపద తయారీ కేంద్రాల పరిశీలన

రోలుగుంట : చెత్తతో సంపద తయారీ శాలలు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయించాలని ఎన్‌ఆర్‌ఇజిఎస్ నర్సీపట్నం క్లస్టర్ ఏపిడి బి.శ్రీనివాసకుమార్ సిబ్బందిని ఆదేశించారు. ఇంజనీరింగ్ కన్సల్‌టెంట్ డి.కామేశ్వర రావుతో కలిసి ఆయన కొమరవోలు, శరభవరం గ్రామాల్లో నిర్మాణాలు పూర్తయిన చెత్తతో సంపద తయారీ శాలలు పరిశీలించారు. వాటి వినియోగం, ఎరువుల తయారీపై సూచనలు చేశారు. కొవ్వూరు తదితర గ్రామాల్లో పనుల్లో జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. 13 పంచాయతీల్లోనూ సకాలంలో నిర్మాణాలు పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని సిబ్బందిని ఆదేశించారు.

### అంగన్వాడీల్లో విద్యుత్ సౌకర్యానికి పంచాయతీ నిధులు

కొయ్యూరు : అంగన్వాడీలకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు పంచాయతీ సాధారణ నిధుల నుంచి మంజూరు చేస్తామని ఎంపిడిఒ ఎస్‌కె.రహమాన్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో పలు అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం లేదన్నారు. వాటికి విద్యుత్ సౌకర్యం కల్పిం చేందుకు అవసరమయ్యే నిధులను ఆయా పంచాయతీల సాధారణ నిధుల నుంచి ఇస్తామని చెప్పారు. వర్షాలు కురుస్తున్నందున పరిశుభ్రతపై దృష్టిసారించామన్నారు. ఇప్పటి నుంచే కార్యకర్తలు ఇంటి పన్నులు వసూలుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.

# 20లక్షల మొక్కలు పంపిణీయే లక్ష్యం

డిఎఫ్ఒ శేఖర్‌బాబు



మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

నర్సీపట్నం : 20లక్షల మొక్కలు పంపిణీయే లక్ష్యంగా పని చేస్తూ మొక్కలు పంపిణీ చేస్తున్నామని నర్సీపట్నం డిఎఫ్ఒ డాక్టర్ జి.శేఖర్ బాబు తెలిపారు.

మంగళవారం నర్సీపట్నం ఆర్టీసి కాంప్లెక్స్‌లో ఫారెస్ట్ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కలు పంపిణీ, మొబైల్ వ్యాన్‌ని మున్సిపల్ వైస్ ఛైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి సుకల రమణమ్మ, టీడీపీ సీనియర్ నాయకులు సుకల అప్పల నాయుడు, ట్రైనీ డిఎఫ్ఒ, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 23న జ్ఞానభేరి



విశాఖపట్నం : రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా తయారుచేయడంలో భాగంగా జ్ఞానభేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 23వతేదీన ఈ జ్ఞానభేరి కార్యక్రమంలో జిల్లాలోని అన్ని కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ముఖ్యంగా ఈ జ్ఞానభేరి కార్యక్రమాన్ని రాష్ట్రంలోని 13 జిల్లాలలోను నిర్వహిస్తున్నామని, ఈనెల 4వతేదీన మొట్టమొదటిసారి తిరుపతిలో నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. జిల్లాకు 10కోట్లు చొప్పున నిధులు కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 16,500 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని మంత్రి అన్నారు. వేదిక వద్ద 30స్టాల్స్‌ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ జ్ఞానభేరికార్యక్రమానికి అధిక సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొంటున్న సందర్భంగా ముందుగానే వారికి వ్యాసరచన పోటీలు, వకృత్వ, ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.1లక్ష నగదు, రెండవ బహుమతికి రూ.50వేలు నగదు ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందజేస్తారని, అదనంగా 30మందికి సర్టిఫికెట్లు కూడా ఇస్తారని మంత్రి అన్నారు. ఈ జ్ఞానభేరి కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు భోజన సదుపాయం ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్-2 డా.ఎ.సిరి, ఏయూ రిజిస్ట్రార్ కె.నిరంజన్, ఏయూ ఇంజనీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ పి.ఎస్.అవధాని, ఎసిపి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాల సాధనకు ప్రోత్సాహకాలు

రావికమతం : ఈ ఏడాది మార్చి నెలలో జరిగిన పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కొత్తకోట హైస్కూల్‌కు చెందిన ఏడుగురు విద్యార్థులకు రూ.8వేలు దొండపూడి గ్రామానికి చెందిన యక్కలదేవ్ చెల్లయ్య పౌండేషన్ ఆధ్వర్యంలో ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా పౌండేషన్ వ్యవస్థాపకులు యక్కలదేవ్ పరదేశి మాట్లాడుతూ తమ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు పౌండేషన్ స్థాపించారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కెవి.మాధవి ఉన్నారు.

**IN THE COURT OF HON'BLE SUBORDINATE JUDGE YANAM**

**O.S.No: 46 of 2017**

**Seru Suryakantham ...Plaintiff**

**Vs.**

**Kota Peddi Raju and others ...Defendants**

**PUBLICATION FOR NOTICE OF HEARING**

**To : 4th Defendant**
**Kota Lavanya,**
**D/o.Peddi Raju,**
**3rd Street, G.M.C.Balayogi Nagar,**
**Yanam.**

Whereas the plaintiff has instituted a suit against you and others for recovery of the amount mentioned in the plaint.You are hereby requested to appear before the Court on **31st day of August 2018 at 10.00 A.M.** to answer the claim and you are also requested to produce all evidences and produce all documents on that day all documents upon which you intend to rely in support of the defence. In default of your appearance on the day afore mentioned the suit will be heard and determined in your absence.

**S.D.SRINIVAS**
**Advocate**
**Yanam.**

**PUBLIC NOTICE**

**General public are hereby informed that my client Sri Manda Veera Venkata Raghavarao, S/o.Butchiraju, R/o.D.No.45-1-24, Jagannaickapur, Kakinada on 13-08-2018 intended to obtain the photo copies of his property and accordingly started to his shop on 13-08-2018 at about 10.00 am from his house by hanging a small (Black Colour with size 30cm x 20cm) Bag to his motor cycle. During the said period, he noticed that the failed to bring his vehicle key and accordingly went into his house to bring key. After coming out in 5 minutes, he noticed that the bag hanged to his vehicle was stolen by unknown person. My client searched for his bag and also submitted a complaint to 1 Town CCS P.S., Kakinada. If anyone found the said bag or the documents mentioned hereunder, may kindly return the same to my client or at below mentioned address.**

**DOCUMENTS LOST**

**1.Original Regd.Partition Deed Dt.25-10-2014 (Doc.No.12272/2014) of Kakinada Sub-Registry.**
**2.Original Regd.Sale Deed Dt.13-03-2014 (Doc.No.2594/2014) of Kakinada Sub-Registry.**
**3.Original Bills 10 in number with regard to my client's Medical business and other photostat copies of documents relating to his property.**

KAKINADA,
Dt.21-08-2018

**M.JAWAHAR AU,**
**ADVOCATE,**
**25-6-11, Ganjam Street,**
**Kakinada.**
**Cell : 9848307906**

# చిత్రభాను

## మరో రిమేక్ సినిమాలో..



తెలుగులో కాటమరాయడు సినిమాలో నటించిన శ్రుతి హసన్ ఆ సినిమా తరువాత ఏ సినిమాలో చెయ్యలేదు. తాజా సమాచారం మేరకు రవితేజ పక్కన ఈ హీరోయిన్ నటిస్తోందని సమాచారం. సంతోష్ శ్రీనివాస్ దర్శకత్వంలో రవితేజ ఓ సినిమా చేయనున్నాడని వార్తలొస్తున్న సంగతి తెలిసిందే, ఈ ప్రాజెక్టు జూన్ నుండి రెగ్యులర్ షుటింగ్ కు వెళ్లే అవకాశం ఉంది. తమిళ్ లో మంచి విజయం సాధించిన తేరి రీమేక్ గా ఈ సినిమా రూపొందించబడుతోంది. మైత్రి మూవీ మేకర్స్ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోంది. రవితేజ తో శ్రుతి హసన్ కాజల్ ఈ సినిమాలో హీరోయిన్ గా నటించే అవకాశాలు ఉన్నాయని వార్తలు వచ్చాయి కాని తాజా సమాచారం మేరకు శ్రుతి హసన్ ఈ సినిమాలో నటించవచ్చని చెబుతున్నారు. శ్రుతి అయితే బాగుంటుందని దర్శక నిర్మాతలు ఆమెను సంప్రదించడం జరిగినట్లు తెలుస్తోంది. క్యాథరిన్ సెకండ్ హీరోయిన్ ఈ సినిమాలో క్యాథరిన్ సెకండ్ హీరోయిన్ గా నటిస్తోంది.

ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ సినిమా గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. రవితేజ నటించిన తాజా సినిమా నేల టికెట్ వచ్చే నెలలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమాతో పాటు శ్రీను వైట్ల సినిమాలో నటిస్తున్నాడు రవితేజ. ఆగస్ట్ నుండి ఆనంద్ సినిమా సంతోష్ శ్రీనివాస్, శ్రీను వైట్ల సినిమాల తరువాత వి.ఐ.ఆనంద్ సినిమాలో నటిస్తున్నాడు రవితేజ.



## స్వప్నం సాకారం!



చిత్రసీమలో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్నది చెన్నై సోయగం త్రిష. దక్షిణాదిలో దాదాపు అందరు అగ్ర కథానాయకులతో జోడీ కట్టిన ఈ సుందరి ఎన్నో కమర్షియల్ విజయాల్ని సొంత చేసుకుంది. అయితే ఈ అమ్మడికి ఓ తీరని కోరిక ఉందట. తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్‌తో కలిసి నటించాలన్నది త్రిష చిరకాల కోరిక. ఇటీవల చెన్నైలో జరిగిన ఓ సమావేశంలో కూడా ఈ సొగసరి ఇదే విషయాన్ని చెప్పింది. అదృష్టం కొద్ది త్రిష కల త్వరలోనే నెరవేరబోతున్నది. రజనీకాంత్ తాజా చిత్రంలో త్రిష ఓ కథానాయికగా నటించనున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే.. యువ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో రజనీకాంత్ ఓ చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. ఈ చిత్రంలో ఇద్దరు కథానాయికల్ని తీసుకోబోతున్నారు. తాజా సమాచారం ప్రకారం త్రిష, మాళవిక మోహనన్‌లను ఖరారు చేసే ఆలోచనలో వున్నట్లు తెలిసింది. త్రిష పేరును దాదాపుగా ఎంపిక చేశారని తమిళ సినీ వర్గాల్లో వినిపిస్తున్నది. ఇదే కనుక నిజమైతే త్రిష చిరకాల కోరిక నెరవేరినట్లేనని ఆమె అభిమానులు సంబరపడిపోతున్నారు.

## మరో బంపరాఫర్!



పంజాబీ సుందరి మెహరీన్ భారీ అవకాశాలతో దూసుకుపోతున్నది. గత చిత్రాల జయాపజయాలతో సంబంధం లేకుండా ఈ అమ్మడికి అగ్ర నిర్మాణ సంస్థల నుంచి ఆఫర్లు వస్తున్నాయి. తాజాగా ఆమె బెల్లంకొండ సాయి శ్రీనివాస్ చిత్రంలో కథానాయికగా ఎంపికైంది. వివరాల్లోకి వెళితే..సాక్ష్యం చిత్రం తర్వాత మరో సినిమాకు శ్రీకారం చుట్టారు బెల్లంకొండ శ్రీనివాస్. వంశధార క్రియేషన్స్ రూపొందిస్తున్న ఈ చిత్రం ద్వారా శ్రీనివాస్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. ఇందులో కాజల్ అగర్వాల్ కథానాయికగా నటిస్తున్నది. మరో నాయికగా మెహరీన్‌ను తీసుకున్నారు. ఈ భామ చిత్ర షూటింగ్‌లో పాల్గొంటున్నది. వినూత్న కథాంశంతో భారీ నిర్మాణ విలువలతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. నీల్‌నితిన్ ముఖేష్, హర్షవర్ధన్ రాణే, పోసాని కృష్ణమురళి సత్యం రాజేష్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ఛోటా కె నాయుడు, సంగీతం: తమన్, మాటలు: అబ్బూరి రవి, నిర్మాత: నవీన్ సొంటినేని, దర్శకత్వం: శ్రీనివాస్.

## నిర్మాతను బ్లేమ్ చేయొద్దు...



టాలీవుడ్లో కాస్టింగ్ కౌచ్ అంశంపై శ్రీరెడ్డి పోరాటం చివరకు ఎలాంటి పరిణామాలకు దారి తీసిందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇక్కడి మాదిరిగానే బాలీవుడ్లో కూడా కాస్టింగ్ కౌచ్ అంశంపై తాజాగా పెద్ద చర్చ సాగుతోంది. సీనియర్ బాలీవుడ్ డాన్స్ కొరియోగ్రాఫర్ సరోజ్ ఖాన్ కాస్టింగ్ కౌచ్ అంశం లేవనెత్తడంతో ఈ విషయం గురించి అక్కడ హాట్ టాపిక్ నడుస్తోంది.

ఇటీవల బీబీసీ డాక్యుమెంటరీలో కాస్టింగ్ కౌచ్ అంశంపై రాధిక ఆప్టే, మరాఠి నటి ఉషా జాదవ్ సెక్సువల్ ఎక్సప్లొటేషన్ గురించి మాట్లాడారు. తాజాగా బాలీవుడ్ హాట్ లేడీ రాఖీ సావంత్ ఈ అంశంపై స్పందించారు. బాలీవుడ్ డర్టీ సీక్రెట్స్ బయట పెట్టారు. ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో కాస్టింగ్ కౌచ్ పరిస్థితులు తనకు కూడా ఎదురయ్యాయని అని రాఖీ సావంత్ తెలిపారు. అయితే ప్రతి నిర్మాత, డైరెక్టర్ అలా ఉండరని రాఖీ సావంత్ స్పష్టం చేశారు. తాను ఎవరికీ అలాంటి ఛాన్స్ ఇవ్వలేదని, టాలెంటుతోనే అవకాశాలు దక్కిచుకుని ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. ఇండస్ట్రీలో ఎవరూ ఎవరినీ రేప్ చేయరు సినిమా ఇండస్ట్రీలో ఎవరూ ఎవరినీ రేప్ చేయరు. చాలా మంది ఏదో ఒక విషయంలో కాంప్రమైజ్ అయి తమకు తాముగా లొంగిపోతారు. కాస్టింగ్ కౌచ్ అంశం గురించి సరోజ్ ఖాన్ బహిరంగంగా మాట్లాడినందకు ఆమెకు సపోర్ట్ చేస్తున్నారు. ఎందుకంటే చాలా మంది ఇలాంటి విషయాల గురించి బయటకు చెప్పుకోవడాని ఇష్టపడరు. ఆమె ధైర్యంగా వెల్లడించారు అని రాఖీ సావంత్ అన్నారు. నిర్మాతలను బ్లేమ్ చేయవద్దు కాస్టింగ్ కౌచ్ అంటూ నిర్మాతలను బ్లేమ్ చేయవద్దు. అవకాశాల కోసం లొంగిపోయే వారు ఉన్నంత వరకు ఇలాంటివి జరుగుతూనే ఉంటాయి. చాలా మంది అమ్మాయిలు ఇండస్ట్రీకి వస్తున్నారు. అవకాశాల కోసం ఇలా షార్ట్‌కట్ దారులు వెతుక్కుంటున్నారు అని రాఖీ సావంత్ అన్నారు. కొంత మంది స్వయంగా సెక్సువల్ ఫేవర్ చేస్తారు కొంత మంది గర్ల్స్ నిర్మాతలు, దర్శకులు అడగక పోయినా వారే వెళ్లి సెక్సువల్ ఫేవర్ చేస్తుంటారు. తర్వాత అవకాశాలు ఇవ్వడం లేదని బ్లేమ్ చేస్తుంటారు. ఇలాంటి వాటి వల్ల అవకాశాలు ఎప్పుడూ రావు, నీలో టాలెంట్ ఉన్నప్పుడే నీకు అవకాశాలు వస్తాయని అని రాఖీ తెలిపారు.

### నారా హమారా - టీడీపీ హమారా

# జయప్రదం చేయాలి

**జిల్లా ఇన్‌ఛార్జి నిమ్మకాయల చినరాజప్ప**



విశాఖపట్నం : భారత మాజీ ప్రధాని వాజ్‌పేయి మరణం దేశ వ్యాప్తంగా సంచలనం కలిగించిన విషయం తెలిసినదే. ఇటీవల వరద ఉధృతికి గురై చాలా మంది ప్రాణాలు కోల్పోయిన కేరళ వాసుల స్మృతి సందర్భంగా మంగళవారం తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశమై సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు నిమ్మకాయల చినరాజప్ప అధ్యక్షత వహించారు. ఈ నెల 28న ఉదయం బ్రహ్మానంద రెడ్డి స్టేడియం, గుంటూరులో నారా హమారా - టీడీపీ హమారా కార్యక్రమానికి తెలుగుదేశం మిత్రులు, అభిమానులు హాజరై విజయవంం చేయాలని ఆయన కోరారు.

ప్రతీ నియోజకవర్గం నుండి ముస్లిం సోదరులందరూ తప్పక హాజరు కావాలని ఆయన కోరారు. బస్సులను కూడా విపరీతంగా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ నెల 23న ఏయూ ఇంజనీరింగ్ గ్రౌండ్స్‌లో జరుగు జ్ఞాన భేరి కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు హాజరౌతారని చిన రాజప్ప తెలిపారు. జిల్లాలో గ్రామ దర్శిని - గ్రామ వికాసం మొదటి విడత కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు అభినందిస్తూ రెండవ దశ కూడా పూర్తి చేయాలని కోరారు.

సమావేశానికి ఇన్‌ఛార్జి మినిస్టర్ నిమ్మకాయల చినరాజప్ప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి నాయుడు, ఎమ్మెల్సీ ఎంవివిఎస్ మూర్తి, పప్పల చలపతిరావు, అంగర రామ్మోహన్, ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు వాసుపల్లి గణేష్ కుమార్, పంచకర్ల రమేష్ బాబు, శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, పల్లా శ్రీనివాసరావు, కిడారి సర్వేశ్వరరావు, వంగలపూడి అనిత, గిడ్డి ఈశ్వరి, మాడుగుల ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శులు చోడే వెంకట పట్టాభిరామ్, బుద్ద నాగజగదీష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పీలా శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ నజీర్, మాజీ మంత్రి మత్సరాస మణికుమారి, రెడ్డి సత్యనారాయణ, మాజీ శాసనసభ్యుడు ఎస్.ఎ, రెహమాన్, సివేరి సోమా, రజక కార్పొరేషన్ చైర్మన్ రాజమండ్రి నారాయణ, పర్యవేక్షకుడు ఎల్ఎల్ నాయుడు, ఎస్ఎన్ఎం రాజు, వేణు గోపాల్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అధినేత సహకారంతోనే ఉత్తమ ఫలితాలు

- వరుణ్ గ్రూప్ సహాయ సహకారాలు మరువలేనివి
- సొంత కుటుంబ సభ్యుల్లా ఆదరిస్తారు
- వరుణ్ గ్రూప్‌లో క్రమశిక్షణే మొదటి మెట్టు
- 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వరుణ్ బజాజ్ సీఈవో శ్రీనివాస్‌కు అభినందనలు





*వరుణ్ బజాజ్‌లో చేరి 15 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా సీఈవో ఆడారి శ్రీనివాస్‌కు అభినందనలు తెలియజేస్తున్న వరుణ్ గ్రూప్ అధినేత ప్రభుకిషోర్, బజాజ్ ఆటో ఏఎస్ఎం చేతన్ మరియు వరుణ్ బజాజ్ సిబ్బంది*

విశాఖపట్నం: వృత్తి ధర్మంలో నైపుణ్యతను చూపిస్తూ యజమాని ఆలోచనలకు రూపకల్పన చేస్తూ పనియే దైవంగా సాగిపోతున్న బాటసారికి విజయాలు వరిస్తాయి.

ఇదే కోవకు చెందిన వరుణ్ గ్రూప్‌లో ఆడారి శ్రీనివాస్ చిరుద్యోగిగా చేరి వరుణ్ బజాజ్‌లో టెస్ట్ రైడ్ మేనేజర్‌గా 2003 ఆగస్టు 21న బాధ్యతలు స్వీకరించి సంస్థ నియమ నిబంధనలకు లోబడి పని చేస్తూ 2005లో షోరూమ్ మేనేజర్‌గా మొదటి పదోన్నతి పొందారు. తరువాతి కాలంలో వరుణ్ బజాజ్ అన్ని షో రూంలకంటే తాను ప్రాతినిధ్యం వహించిన షో రూంను మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేసి తన శక్తి సామర్థ్యాలను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లారు.

2006లో జీఎంగానూ, అనంతరం 2012లో వరుణ్ బజాజ్ సీఈవోగా పదోన్నతి పొంది అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా నేటి వరకూ తన పటిమా సామర్థ్యాలతో వరుణ్ బజాజ్‌ను సమున్నత స్థానానికి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తున్నారు.

వరుణ్ సంస్థలో చేరి 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్ స్వయంగా వచ్చి శ్రీనివాస్‌కు అభినందనలు తెలియజేశారు.

తమ సిబ్బందితో కలిసి తన ప్రయాణ అనుభూతులను పంచుకున్నారు. ఈ సందర్భంగా తన విజయ రహస్యాన్ని ఆయన మాటల్లోనే.. వరుణ్ గ్రూప్‌లో క్రమశిక్షణకు మొదటి స్థానం ఎప్పుడూ ఉంటుందని, ఈ సంస్థలో చేరిన స్వీపర్ నుండి అధినేత వరకు అందరూ సమానమేననే భావన ప్రతీ ఒక్కరిలోనూ ఉండేందుకు యాజమాన్యం ఆ విధమైన చర్యలు తీసుకుంటుందని శ్రీనివాస్ తెలియజేశారు. యాజమాన్యం కార్మికులను తమ కుటుంబ సభ్యుల్లా చూసుకుంటారని అనునిత్యం ఉద్యోగంలో ఉండే మెళుకువలను తెలుపుతూ ఉద్యోగస్తులలో శక్తిసామర్థ్యాలను పెంపుచేస్తారన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రత్యేక బహుమతులు అందజేస్తూ ఉద్యోగుల్లో మరింత ఉత్సాహాన్ని నింపేందుకు యాజమాన్యం తీవ్ర కృషి చేస్తుందని అన్నారు. విధి నిర్వహణలో పడి ఆరోగ్యంపై శ్రద్ధ చూపలేమన్న భావన ఉద్యోగులలో కలగకుండా ఉండేందుకు ప్రతి నెలా మెడికల్ క్యాంప్‌లు నిర్వహించడం జరుగుతుందన్నారు.

తన విజయంలో యాజమాన్యంతో పాటు సహచర ఉద్యోగుల సహాయ సహకారాలు మరువలేనివని వరుణ్ బజాజ్ సీఈవో ఆడారి శ్రీనివాస్ తెలియజేశారు.

# గీతంలో ప్రాంగణ నియామకాలకు శుభారంభం

**డెల్లాయిట్‌కు 28 విద్యార్థులు ఎంపిక**



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 2018 విద్యా సంవత్సరానికి ప్రాంగణ నియామకాల సందడి ప్రారంభమైంది. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరం విద్యార్థులను ఎంపిక చేసుకోవ డానికి ప్రముఖ కంపెనీలు బారులు తీరాయి. గత కొద్ది రోజులుగా ప్రముఖ ఐటి సంస్థ డెల్లాయిట్ విద్యార్థులకు దశల వారీగా రాత పరీక్షలను, మౌఖిక పరీక్షలను నిర్వహిస్తూ వచ్చింది. ఇందుకు గాను సంస్థ తన గ్లోబల్ డెల్లాయిట్ అప్లికేషన్ స్టూడియో (జి డాస్) కు అవసరమైన టెక్నాలజీ అనలిస్ట్, బిజినెస్ సొల్యూషన్ మరియు సిస్టమ్స్ ఇంజనీర్- ఉద్యోగాలకు గీతం ప్రాంగణంలో ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ కార్యాలయం లో విద్యార్థుల ఎంపికను చేపట్టింది. మంగళవారం గీతం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులను 10 బృందాలుగా వేరుచేసి ఆన్‌లైన్ పరీక్ష, కేస్ స్టడీ అనాలసిస్ లతో పాటు టెక్నికల్, హెచ్ ఆర్ ఇంటర్వ్యూలను నిర్వహించింది.

అన్ని దశలు దాటి విజయవంతంగా నిలచిన 28మంది విద్యార్థులను డెల్లాయిట్ గ్లోబల్ అప్లికేషన్ స్టూడియోకు ఎంపిక చేస్తూ ప్రకటన చేయడంతో విశ్వవిద్యాలయం వర్గాలలో ఆనందం వ్యక్తం అయింది. ఎంపికయిన విద్యార్థులకు రూ. 6.2 లక్షల వార్షిక వేతనం అంద చేయనున్నట్లు సంస్థ వెల్లడించింది.

దేశం మొత్తం మీద అతి తక్కువ విద్యాలయాలో మాత్రమే డెల్లాయిట్ ఈ తరహ కొత్తతరం ఉద్యోగాలకు ప్రాంగణ నియామకాలు నిర్వహించిందని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ తెలిపారు. ఇంత పెద్ద సంఖ్యలో గీతం విద్యార్థులు ఎంపిక కావడం శుభారంభంగా ఆయన పేర్కొన్నారు.డెల్లాయిట్ తో పాటు సుప్రసిద్ధ సంస్థలు మైక్రోసాఫ్ట్,టిసిఎస్, వాల్యూలేబ్స్,ఇన్‌వెనియో, రానున్న రోజుల్లో ప్రాంగణ నియామకాలకు తేదీలను ఖరారు చేశాయని ట్రైనింగ్ ప్లేస్ మెంట్ ఆధకారి కమాండర్ గురుమూర్తి గంగాధరన్ వెల్లడించారు.

కాగా ప్రాంగణ నియామకాలలో ఎంపికైన విద్యార్థులను గీతం విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు అభినందించారు. రానున్న ప్రాంగణ నియామకాలలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఎంపిక కాగలరన్న ఆశాభావాన్ని ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# షూటింగ్‌లో తొలి స్వర్ణం...



జకర్తా: ఇండోనేషియా వేదికగా జరుగుతోన్న ఆసియా క్రీడల్లో భారత షూటర్లు తమ హవా కొనసాగిస్తున్నారు. పురుషుల 10మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో ఇద్దరు భారతీయులు పతకాలు దక్కించుకున్నారు. 16 ఏళ్ల సౌరభ్ చౌదరి భారత్‌కు షూటింగ్‌లో తొలి స్వర్ణాన్ని అందించాడు. మరో షూటర్ అభిషేక్ వర్మ కాంస్యంతో సరిపెట్టు కున్నాడు.

240.7 పాయింట్లతో సౌరభ్ అగ్రస్థానంలో నిలవగా జపాన్‌కు చెందిన టొమోయుకి మసుడా రజతం దక్కించుకున్నాడు. 219.3 పాయింట్లతో అభిషేక్ మూడో స్థానంలో నిలిచాడు. సౌరభ్ ఆసియా గేమ్స్‌లో అత్యధిక పాయింట్లతో రికార్డు కూడా నెలకొల్పాడు. దీంతో ఇప్పటి వరకు ఆసియా క్రీడల్లో భారత్ పతకాల సంఖ్య 7కు చేరింది. ఇందులో 3 స్వర్ణాలు, 2 రజతాలు, 2 కాంస్యాలు ఉన్నాయి. ఒక్క షటింగ్‌లోనే భారత్ 5 పతకాలు గెలవడం విశేషం.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

చదవండి
చదివించండి
విజయభాను

# జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేశారు

- ఆశాస్త్రీయంగా రాష్ట్ర విభజన చేశారు - బాబు పాలనతోనే రాష్ట్రాభివృద్ధి
- ప్రజా ధనాన్ని దోచుకున్న ఘనత వైఎస్ కుటుంబానిదే
- రాష్ట్ర గొర్రెల, మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు



విశాఖ సిటీ : కాంగ్రెస్ పాలన, వైఎస్ హయాంలో జలయజ్ఞం పేరుతో వేల కోట్ల రూపాయలను అవినీతి చేసి జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా చేశారని రాష్ట్ర గొర్రెల, మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు ఆరోపించారు. గ్రేటర్ విశాఖ 37వ వార్డు పరిధిలో గల బూత్ నెం 19, ఇందిరానగర్-5 గ్రామంలో నగర దర్శిని (నగర వికాసం) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గంకల అప్పారావు మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం 10 ఏళ్ళు హయాంలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేసి ప్రభుత్వ సొమ్మును లూటీ చేసిన అప్పటి ముఖ్యమంత్రులు డా. వైయస్ రాజా శేఖర్ రెడ్డి ,కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ,లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న ఘనత వారికే దక్కుతుందని, ఆశాస్త్రీయంగా, హేతుబద్ధతలేకుండా జరిగిన రాష్ట్ర విభజనతో రూ 16 వేల కోట్ల లోటుతో, 22 మిలియన్ యూనిట్ల కరెంటు కొరతతో ,నెత్తిన అప్పు పెట్టి , కాంగ్రెస్ బీజేపీ రాష్ట్ర విభజన చేశారు .అటువంటి పరిస్థితులలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టిన డైనమిక్ లీడర్ నారా చంద్రబాబు నాయుడని కొనియాడారు. ప్రతీ పేద కుటుంబంలో వ్యక్తి జననము నుండి మరణం వరకు అవసరమయ్యే అనేక సంక్షేమ పథకాలను ప్రవేసపెట్టిన నాయకుడు, నిరంతరం ప్రజలతో, ప్రజలకొరకు పనిచేస్తున్న నాయకుడు ఆయన. ఆయనే కాకుండా ఆయన కుమారుడు కూడా ఆయనతో కలసి దేశ విదేశాలు తిరిగి అనేక పెట్టుబడుల సంస్థలను మన రాష్ట్రానికి తీసుకువచ్చి నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తున్న ఘనత వారికే దక్కుతుందని అన్నారు. రాష్ట్రాన్ని దోచుకున్న కాంగ్రెస్ పార్టీ నుండి పుట్టుకు వచ్చిన పిల్ల కాంగ్రెస్ పార్టీ మరియు రాజకీయ అనుభవం లేనటువంటి కొత్త పార్టీలు చెబుతున్న మోసపూరిత మాటలను నమ్మవద్దని ప్రజలకు తెలియజేసారు .2019లో జరగబోవు ఎన్నికలలో తిరిగి భారీ మెజారిటీ తో గెలిచే విధం గా ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించాలని రాష్ట్ర సంక్షేమ కార్యక్రమాలను తెలియజేసాతున్నా కరపత్రాలను వివరిస్తూ ఇంటింటికి వెళ్లి అందజేశారు.ఈ కార్యక్రమం లో విశాఖ అర్బన్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఆవల నారాయణస్వామి , బూత్ కన్వీనర్ వడిసెల చిన్నములు ,రొంగలి మహేశ్వరరావు, యాగంటి ఆదిలక్ష్మి, గుమ్మడి కుమారస్వామి, సుజి, బకరాజు, సుంకాన శకుంతల, కృష్ణ వేణి, అరుణ, అప్పలనరసమ్మ, అధికసంఖ్యలో కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు .




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# గోదావరికి పెరిగిన వరద ఉధృతి



యానాం: ఎగువ ప్రాంతాలలో కురుస్తున భారీ వర్షాలతో వృద్ధ గౌతమి గోదావరికి వరద ఉధృతి పెరిగింది. గత నాలుగు రోజలతో పోలిస్తే ప్రస్తుతం వరద ప్రవాహం మరింత ఉధృతంగా పెరిగింది. దవళేశ్వరం బ్యారేజి నుండి సముద్రంలోకి వరద నీరు వదలడంతో ఆ నీరు యానాం గోదావరి గుండా సముద్రంలో కలయవలసి ఉంది యానాంలో ప్రస్తుతం నీటిమట్టం 3.15 అడుగులు ఉంది. 4 అడుగులు పెరిగితే మరింత ప్రమాదం జరిగే అవకాశం ఉంది. దీంతో పల్ల ప్రాంతాలు జలమయమయ్యాయి. గోదావరిని అనుకొని ఉన్న లంక భూములు, పలు కాలనీలు నీట మునిగాయి. రాజీవ్‌గాంధీ బీచ్‌లోని రాజీన్‌గాంధీ పార్కు, భారత మాత విగ్రహాల చుట్టూ వరదనీరు చేరుకుంది. వరద ప్రభావతి ప్రాంత ప్రజలు పడవల సహాయంతో రాకపోకలు సాగిస్తున్నారు. ఇళ్ళను విడిచి పునరావాస కేంద్రాలకు వస్తే ఇల్లు చోరీకి గురయ్యే అవకాశం ఉందని బాధితులు వాపోతున్నారు. ఈ వరద మరింత పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు రక్షణ చర్యలు చేపట్టారు.

**వరద ప్రభావంపై మంత్రి మల్లాడి సమీక్ష అధికారులపై ఆగ్రహం**

యానాంలోని వరద ప్రభావంవలన జరిగిన నష్టంపై పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు పరిపాలనాధికారి కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం మధ్యహ్నాం చెన్నై నుండి విమానంలో రాజమండ్రి చేరుకుని అక్కడ నుండి నేరుగా రోడ్డు మార్గం గుండా యానాం చేరుకొని పరిపాలనాధికారి కార్యాలయంలో వరద పరిస్థితిపై పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు అధ్యక్షతన వివిధ శాఖాధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో ప్రజాపనుల శాఖ సెక్రటరీ దేవంత్, ప్రజాపనులశాఖ చీఫ్ ఇంజనీరు షణ్ముఖ సుందరంలు వరద పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత వారం రోజులుగా యానాంలో వరదల వలన జరిగిన నష్టాన్ని దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు వివరించారు. వరదలు, వర్షాలు కారణంగా ఏర్పడిన నష్టాన్ని వీడియో ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. శాఖలవారీగా పుదుచ్చేరి నుండి వచ్చిన అధికారులు వరద పరిస్థితిగురించి తెలుసుకున్నారు. వరద బాధితులకు అందచేసిన సహాయ చర్యలుగురించి జరిగిన నష్టంగురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశానికి హాజరుకాని ఆరోగ్యశాఖ డిడి ఎంవిఎస్ ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ ఇ. సత్యనారాయణలపై మంత్రి మల్లాడి ఆగ్రహం వ్యక్తంచేశారు. వరదల సమయంలో ప్రజలకు సేవలు



అందించవలసిన అధికారులు సెలవులపై వెళ్ళడం ఏమిటని పరిపాలనాధికారిని ప్రశ్నించారు. ఇటువంటి అధికారులపై తక్షణం చర్యలు చేపట్టాలని పుదుచ్చేరి ప్రజాపనుల శాఖ చీఫ్ ఇంజనీరుకు అధికారులపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీనిపై సిఇ షణ్ముఖ సుందరం పరిపాలనాధికారికి ఆ అధికారుల ఇద్దర్ని సస్పెండ్‌చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ జి.గౌరీసరోజ, ప్రజాపనులశాఖ ఇఇ రాందాసు, ఎస్‌పి నితిన్ గోహల్, విద్యాశాఖ అధికారి కాలేశాయినాద్, మత్స్యశాఖ ఎడి దడాల గొంతయ్య, ప్రజాపనులశాఖ జెఇలు ఎంవై హుసేన్, కాళహస్తి జ్యోతిరాజు, పితాని భాస్కరరావు, మున్సిపల్ ఎఇ మేడిశెట్టి రామలింగేశ్వరరావు, జె.ఇ. మనోహర్, ఎస్ఐ వి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

**నష్టపోయిన బాధితులను ఆదుకుంటాం మంత్రి మల్లాడి**

భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన బాధితులందర్నీ ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు అన్నారు. స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంవద్ద ఏర్పాటుచేసిన కార్యాలయంలో ఆయన బాధితులను ఉద్దేశించి మాట్లాడారు. గత వారం రోజులు నుండి కురుస్తున్న వర్షాలు, వరదలవలన యానాంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రభావంవలన కూలిపని చేసుకొనేవారు ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక్కడ పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా రైతులు వివిధ కాలనీలకు చెందిన ప్రజలు వినతిపత్రాలు సమర్పించారు. ప్రస్తుత పరిస్థితులపై తక్షణం ఆర్థిక సహాయం చేసేలా చర్యలు చేపట్టాలని వినతిపత్రాలలో కోరారు.

**వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన**

ఫ్రాన్సుతిప్ప, కోనా వెంకటరత్నం కాలనీ , వీరభద్రకాలనీ, బాలయోగి నగర్, ఓల్డ్‌రాజీవ్‌నగర్, గురుక్రిష్ణాపురం, వరద ప్రభావిత ప్రాంతాలలో పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు, పుదుచ్చేరి ప్రజాపనుల శాఖ చీఫ్ ఇంజనీర్ షణ్ముఖ సుందరం, సెక్రటరీ దేవంత్, పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావులు పరిశీలించారు. పునరావాస కేంద్రాలలో వారికి అందుతున్న సహాయ చర్యలు గురించి బాధితులను అడిగి



తెలుసుకున్నారు. చేపట్టవలసిన చర్యలు గూర్చి అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ సంద్భంగా పునరావాస కేంద్రాలలో నిరాశ్రయులైన బాధితులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కేరళ వరదబాధితుల సహాయార్ధం రూ.5వేలు విరాళం ఇచ్చిన

### నగర తెదేపా మహిళా ఉపాధ్యక్షురాలు అనంతలక్ష్మి



గాజువాక: కేరళ వరద బాధితుల సహాయార్ధం నగర తెదేపా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు సర్వసిద్ది అనంతలక్ష్మి రూ. 5వేలను విరళంగా అందజేసారు. మంగళవారం నియోజకవర్గం తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు కేరళ వరద బాధితులకోసం సహాయనిధి కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో తెదేపా శ్రేణులు పాల్గొని విరాళాలను అందజేసారు. అనంతలక్ష్మి మాట్లాడుతూ కష్టంలో ఉన్న కేరళను మనమందరం ఆదుకోవలసిన బాధ్యత మనపై ఉందని అన్నారు. వరదల వలన అక్కడ ప్రజలు తిండి, బట్ట, గూడు లేక నానా అవస్థలు పడుతున్నారని, ఉదారంగా మనమందరం సహాయం చేయవలసిన అవసరం ఉందని, అందుకు ప్రతీ ఒక్కరూ వారికి సహాయ, సహకారాలను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



కేరళ రాష్ట్రంలో సంభవించిన పెనుతుఫాను భాదితులకు సహయార్థం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రకార్యదర్శి సనపల చంద్రమోళి(అభయ ఆంజనేయ ట్రస్ట్ చైర్మన్) లక్ష రూపాయలను విశాఖపట్నంలో గల కేరళా కళాసమితి వారికి అందచేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రెసిడెంటు ఎ.ఆర్.జి. ఉన్నితన్, సెక్రటరి ఎం.సి. తంకచన్, ట్రెజరర్ ఆర్ మనోజ్‌కుమార్, సంఘసభ్యులు, సనపల ఉమాపతి, పైడి క్రిష్ణారావు, గుంపుల శరత్‌బాబు మరియు తాటిపూడి వెంకట్ పాల్గొన్నారు.

## పెద్దాపురం డివిజన్ ధాన్యం కొనుగోలు సిబ్బందికి శిక్షణా తరగతులు





పెద్దాపురం: మధ్య ధళారీల ప్రమేయం లేకుండా రైతులకు కల్పిస్తున్న మద్దతు ధర పూర్తిగా పొదడానికి రాష్ట్ర ప్రభుత్వం వినూత్న శిక్షణ ఇవ్వడం జరుగునని జిల్లా పౌరసంబందాల సంస్థ ఎం.డి. ఇ.ఎస్. జయరాములు తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక టిటిడి సిలో పెద్దాపురం డివిజన్ పరిధిలో 12 మండలాలకు సంబంధించిన 2018-19 ఖరీఫ్‌కు గాను, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ శిక్షణలో జయరాములు మాట్లాడుతూ రైతులకు కల్పిస్తున్న కనీస మద్దతు ధర పొందడానికి మధ్యవర్తులను పూర్తిగా తొలగించడానికి ఈ శిక్షణ ఎంతోఉపయోగ పడుతుందని అన్నారు. రైతుకు ప్రభుత్వ నిర్ధారించిన సాధారణ వరి రకానికి రూ. 1750లు క్వింటాలకు, గ్రేడ్ ఎ. రకానికి రూ. 1770లు, క్వింటాలకి కనీస మద్ధతు ధర కల్పించినదని చెప్పారు. ఇందులో భాగంగా సిబ్బందికి శిక్షణ ఇస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమములో ట్రైనింగ్ ప్రోగ్రాం ఆఫీసర్ యు.కె. మిశ్రా, టిపిఎస్ ప్రాజెక్ట్ శర్మ, ఒఎస్ డి.ఒ. ప్రభాకరరావులు శిక్షణ ఇవ్వడం జరిగింది.

ఈ శిక్షణా తరగతులలో ఎఎస్ఒ పురుషోత్తమ కుమార్ మాట్లాడుతూ డివిజన్‌లోగల 12 మండలాల్లో 38 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేశామని వీటిలో 12 వెలుగు గ్రామ సంఘాల ద్వారా, 26 సహకార పరపతి సంఘాల ద్వారా నిర్వహిస్తామని తెలిపారు. శిక్షణా తరగతులలో ఎంఎస్ఒలు డిప్యూటీ తహశీల్దార్లు డాటా ఆపరేటర్లు, కేంద్ర నిర్వహణ సభ్యులు, వెలుగు సభ్యులు, ఎపిఒలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చైతన్య మహిళా జూనియర్ కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుక



గాజువాక: స్థానిక గాజువాకలో గల వాసవి కల్యాణ మండపంలో చైతన్య మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులచే ఫ్రెషర్స్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కనకమహాలక్ష్మీ దేవస్థానం ఇ.ఒ. మరియు డిప్యూటీ కలెక్టర్ శ్రీమతి ఎస్. జ్యోతి మాధవి విచ్చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు క్రమశిక్షణ, వాక్‌చాతుర్యాన్ని, మంచితనాన్ని, సహాయగుణాన్ని అలవర్చుకోవాలని, తల్లిదండ్రుల కలలను నెం´వేర్చాలని చెప్పారు. కులాలకు, మతాలకు అతీ తంగా మంచితనానికి పెద్దపీట వేయ్యాలని చెప్పారు.

ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యక్షులు శ్రీమతి కె. శకుంతల, ఉపాధ్యక్షులు మంత్రి శంకరనారాయణ, కరస్పాండెంట్ జెఎస్ఆర్ఎన్ వర్మ మరియు కళాశాల ప్రిన్సిపాల్ బి. రాధా పాల్గొన్నారు. వక్తలు ప్రసంగిస్తూ విద్యార్థినులు అందరూ ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు. మరియు ఈ కార్యక్రమంలల మానవహక్కుల కమీషన్ కన్వీనర్ మంత్రి శ్యామ్‌ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ప్రిన్సిపాల్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

## వాడచీపురుపల్లి బాలుర హస్టల్‌పై ఎసిబి దాడులు

పరవాడ : ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్ పై జరుగుతున్న దాడుల నేపథ్యంలో భాగంగా మంగళవారం మండలంలోని వాడ చీపురుపల్లి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహంపై ఏసిబి డి.ఎస్.పి .రామకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో దాడులు జరిపారు. ఈ మేరకు బాలుర వసతి గృహంలో జరుగుతున్న అవకతవకలు అక్రమాలు జరుగుతున్న విషయం తెలుసుకున్న ఏసిబి అధికారులు దాడులు నిర్వహించారు. బాలుర వసతి గృహంలో వార్డెన్ సిహెచ్ శ్రీనివాసరావు హాస్టల్ దగ్గర స్థానికంగా ఉండకపోగా, అదే విధంగా విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజన సదుపాయాలు సమకూర్చలేదని, గోడౌన్ స్టాక్‌కు రికార్డుల ప్రకారం స్టాక్‌కు మధ్య తేడా గుర్తించారు. మౌలిక సదుపాయాలు కూడా సక్రమంగా లేవని గుర్తించారు. వసతి గృహంలో విద్యార్థులకు శుద్ధి చేసిన నీటి నివాడకపోవటం, వసతి గృహంలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు సక్రమంగా లేవని గుర్తించారు, ఈ నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తదుపరి వారిపై చర్యలు తీసుకొంటామని అన్నారు. ఈ దాడుల్లో సర్కిల్ ఇన్స్పెక్టర్‌లు గణేష్, అప్పారావులు మరియు సిబ్బంది పాల్గానారు.

**శివసదన్ కాటేజీకి రూ.10,00,000/- విరాళము**

అన్నవరం:తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై నిర్మిస్తున్న శివసదన్ కాటేజీకి తూ.గో.జిల్లా కాకినాడ రూరల్ పెద్దపురప్పాడు గ్రామానికి వెలగ.వెంకట కృష్ణారావురూ.10,00,00/- విరాళమును దేవస్థానం పిఆర్వో తులా.రాముడుకు అందజేశారు.

**ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో జాతర మహోత్సవాలు**

అన్నవరం:తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో శ్రీశ్రీ వనదుర్గమ్మ వారి ఆలయంలో జాతర మహోత్సవాలు ఘనంగా మంగళవారం ప్రారంభం అయ్యాయి.

## నగర బిజెపి ముఖ్య నాయకుల సమావేశం



విశాఖపట్నం : ఈరోజు ఉదయం 11 గంటలకు సాయిప్రియ రిసార్ట్స లో బిజెపి ముఖ్య నాయకుల సమావేశం నగర అధ్యక్షులు యమ్.నాగేంద్ర అధ్యక్షతన ఏర్పాటైనది.. ముఖ్య అతిధిగా బిజెపి జాతీయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ కో ఇంచార్జ్ సునీల్ దియోదర్ జీ హాజరైనారు..వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో పోలింగ్ భూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని చెప్పారు.. ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి ప్రభుత్వం స్థాపించే లక్షంగా పనిచేయాలని కార్యకర్తలకు దిశానిర్ధేశం చేసారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రతిపక్షనేత జగన్ ఆంధ్రప్రదేశ్ ను దోపిడీ చేసారన్నారు. ఈ అవినీతిపరులిద్దరి బారి నుండి రాష్ట్రన్ని కాపాడే బాధ్యత మనదేననీ తెలిపారు. కార్యక్రమానికి యంపి డా.కంభంపాటి హరిబాబు, బిజెపి పూర్వ అధ్యక్షులు పి.వి.చలపతిరావు, యమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు, యమ్మెల్సి పివియన్ .మాధవ్, నగర అధ్యక్షులు యమ్.నాగేంద్ర హాజరయ్యారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేంద్రప్రకాష్ ప్రకాశరెడ్డి సుబ్బురామిరెడ్డి రాజకుమారి పివి నారాయణరావు, ప్రభారి పులుసు జనార్ధన్ (మాజీ మేయర్) రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, నియోజవర్గం కన్వీనర్లు, వార్డు అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెల రోజుల్లో గుంతలులేని రోడ్లుగా విశాఖను తీర్చిదిద్దాలి - జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్





విశాఖపట్నం: రానున్న నెల రోజుల్లో జిల్లాలోని రోడ్లపై ఉన్న గుంతలు అన్ని పూడ్చివేసి గుంతులులేని రోడ్లుగా విశాఖను తీర్చిదిద్దాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి. నేషనల్ హైవే అథారిటీ అధికారులను జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన రహదారి భద్రత కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులు అన్నింటినీ గుంతలులేని వాటిగా తీర్చిదిద్దాలని, ఈ పనుల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని ముఖ్యమంత్రి సూచించారన్నారు. ముఖ్యంగా పంచాయితీరాజ్, ఆర్ అండ్ బి శాఖల సూపరింటెండెంట్ ఇంజనీర్లు ఈ పనులు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలన్నారు. గుంతులు ఉన్న రోడ్ల జాబితాను రూపొందించి తమకు అందచేయాలన్నారు. ఏజెన్సీల గుర్తింపు, టెంటర్లు ఖరారు ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. అనందపురం - అనకాపల్లి జాతీయ రహదారిలో చాలా గుంతలు ఉండటం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఆ రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేయాలని నేషనల్ హైవే అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్‌ను ఆదేశించారు. అగనంపూడి టోల్‌గేట్ వద్ద లైట్లు ఏర్పాటు చేయడానికి జివిఎంసి స్థంభాలను వినియోగించుకొనేలా అనుమతించాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు. అచ్యుతాపురం - గాజువాక ఆర్ అండ్ బి రహదారి మీడియన్‌ను ఎత్తుచేయాలని, లైటింగ్‌ను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. నొవొటెల్ జంక్షన్ అభివృద్ధి పనులను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలన్నారు.

అదనపు పోలీస్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ జాతీయ రహదారిలో రేడియం స్టిక్కర్లను ఏర్పాటుచేయాలని, పరవాడ - అచ్యుతాపురం రోడ్డుపై లైటింగ్ ఏర్పాటుచేయాలని అన్ని జంక్షన్లలో రబ్బరు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటుచేయాలని కోరారు. ఉప రవాణా కమిషనర్ ఎస్. వెంకటేశ్వరరావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో జూలై మాసంలో జరిగిన రోడ్డు ప్రమాదాలు, మరణాలు, వాటి నివారణకు తీసుకుంటున్న రహదారి భద్రత చర్యలను వివరించారు.

వుయ్ ద పీపుల్ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి రాధికా సతీష్‌ను, రిటైర్డు ఆర్‌టిఒ ఖాన్‌ను జిల్లాస్థాయి రోడ్డు సేఫ్టీ కమిటీలో సభ్యులుగా నియమిస్తూ నియామక పత్రాలను కలెక్టర్ ఈ సందర్భంగా వారికి అందచేశారు.

ఎడిసిపి (ట్రాఫిక్) రమేష్‌కుమార్, ఎసిపి (ట్రాఫిక్) పి.వి.కె. వర్మన నేషనల్ హైవే అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటరత్నం తదితరులతో పాటు రవాణా, ఎక్సైజ్, రోడ్లు, భవనాలు, పంచాయతీరాజ్, జివిఎంసి. ఆర్‌టిసి శాఖలకు చెందిన అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.